



# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్


PJV ప్రజా వీక్షణం టీవి

Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :97 శనివారం 28 ఫిబ్రవరి 2026 పేజీలు : 12 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari



## విద్యా కమిషన్‌లో విద్యావేత్తలేరీ ?

### విద్యావేత్తలే లేని కమిటీ నివేదికతో సాధించేదేమిటి

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

**హైదారాబాద్,ఫిబ్రవరి27 ప్రజా వీక్షణం:**

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ విద్యా కమిషన్‌లో అనుభవమున్న విద్యావేత్తలు లేరని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అన్నారు. తెలంగాణ విద్యా కమిషన్‌లో స్కూల్ పిల్లలకు గానీ, కాలేజీ లేదా యూనివర్సిటీ స్థాయిలో

## తమిళనాట ఒకే విడతలో ఎన్నికలు



### పరిశీలనలో ఉందన్న ఎనినికల సంఘం ఛైర్మన్

**చెన్నై,ఫిబ్రవరి27 ప్రజా వీక్షణం :**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఒకే విడతలో నిర్వహించాలని పలు పార్టీలు సూచించినట్టు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. వారి విజ్ఞప్తులను వివిధ కోణాల నుంచి పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పుడే దీనిపై ఒక స్పష్టత ఇస్తామని అన్నారు.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపై జ్ఞానేశ్ కుమార్ శుక్రవారంనాడు సమీక్ష జరిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్రంలో జరిపిన ఎస్ఐఆర్ ప్రక్రియ దేశానికే ఒక మోడల్‌గా నిలిచిందని, విజయవంతంగా ఈ ప్రక్రియ పూర్తయిందని చెప్పారు.

మిగతా 2 లో

## లొంగిన మావోయిస్టులకు అండ

### రివార్డులు త్వరగా అందచేస్తాం

### లొంగిన నేతలతో సిఎం రేవంత్ భేటీ



**హైదారాబాద్,ఫిబ్రవరి27 ప్రజా వీక్షణం:**

మిగతా 2 లో

## రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నా.. నడిగడ్డ బిఆర్ఎస్ వెనకే

### పాలమూరులో గెలిచిన కౌన్సిలర్లకు సన్మానం

### రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందనిన కెటిఆర్

**హైదరాబాద్,ఫిబ్రవరి27 ప్రజా వీక్షణం :**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ నడిగడ్డలో మాత్రం ప్రజల విశ్వాసం ఇప్పటికీ బీఆర్ఎస్ పైనే ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నడిగడ్డ స్ఫూర్తి రాష్ట్రం మొత్తం వ్యాపించాలని పిలుపునిచ్చారు.




మిగతా 2 లో



## బిఆర్ఎస్ నేతలపై తప్పడు కేసులు అబద్ధం


### క్యాతనపల్లిలో రౌడీయిజం చేసిన బాల్క సుమన్

### హింసకు తామెప్పుడూ వ్యతిరేకం: మంత్రి వివేక్

**మంచిర్యాల,ఫిబ్రవరి27 ప్రజా వీక్షణం:**

ఇప్పటి వరకు ఏ ఒక్క బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేయించలేదని మంత్రి వివేక్ వెంకటస్వామి చెప్పారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికలో ఎక్స్ అఫిషియో ఓటు హక్కు వినియోగించుకోవడానికి వెళ్తుంటే

2 లో



## ఓటర్ల జాబితా సవరణ పేరుతో బీజేపీ కుట్ర చేస్తోంది

### ప్రధాని మోదీకి ఇజ్రాయెల్ అంటే ఎందుకంత ప్రేమ?


### అసదుద్దీన్ ఫైర్మోదీ ఇజ్రాయెల్ ప్రేమ వెనుక ఉన్నది ఆర్ఎస్ఎస్ భావజాలమేనన్న ఒవైసీ

నెతన్యాహు లాంటి యుద్ధ నేరస్తుడిని ఆలింగనం చేసుకోవడం సరికాదని వ్యాఖ్యలు

2 లో

## దోమల నివారణ, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి

- కేటాయించిన స్థలంలోనే చెత్త వేసేలా అవగాహన
- హోటల్స్‌లో ఫుడ్ సేఫ్టీకి ప్రత్యేక చర్యలు
- అవసరమైతే కిచన్‌లలో సిసి కెమెరాల ఏర్పాటుతో పరిశీలన
- మున్సిపల్ శాఖపై సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు



**హైదారాబాద్,ఫిబ్రవరి27 ప్రజా వీక్షణం:**

శానిటేషన్, దోమల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు దిశానిర్దేశంచేశారు. మున్సిపల్ అధికారులు మార్క్ చేసిన చోటనే చెత్త వేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు.

మిగతా 2 లో

## జూబ్లీహిల్స్ ఫ్లై ఓవర్ పనులు ప్రారంభం

### ట్రాఫిక్ మళ్లింపు చేపట్టిన పోలీసులు

### పనులు పరిశీలించిన సిపి సజ్జన్నార్



**హైదరాబాద్,ఫిబ్రవరి27 ప్రజా వీక్షణం:**

బంజారాహిల్స్ రోడ్ నెంబర్-2లో పార్క్ హయత్ వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. నిర్మాణ పనులని మేఘా నిర్మాణ సంస్థ ప్రారంభించింది. వంతెన నిర్మాణ పనులు ప్రారంభమైన ప్రాంతాన్ని హైదరాబాద్ సీపీ సజ్జనార్ పరిశీలించారు. సీపీ సజ్జనార్‌తో పాటు ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ నిర్మాణ సంస్థ ప్రతినిధులు పరిశీలించారు. ÷÷-లఓల్ల÷వర్ నిర్మాణ పనులు ప్రారంభమైన సందర్భంగా శుక్రవారం నుంచి పలుమార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ సందర్భంగా సీపీ సజ్జనార్ మీడియాతో మాట్లాడారు.

మిగతా 2 లో

- బిఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు అబద్ధం
- బస్సులపై జీఐ వారసత్వ ప్రదర్శన
- జీఐ హస్తకళలతో అలంకరించిన ప్రత్యేక బస్సులు
- జెండా ఊపి ప్రారంభించిన గవర్నర్ , మంత్రి పొన్నం

## జీఐ ఆన్ వీల్స్.. టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం




**హైదరాబాద్,ఫిబ్రవరి27 ప్రజా వీక్షణం:**

దేశంలోనే తొలిసారిగా 'జీఐ ఆన్ వీల్స్' కార్యక్రమాన్ని శుక్రవారం హైదరాబాద్‌లోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ వద్ద తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , టీజీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ / మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి , హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి పాల్గొన్నారు.సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, జీఐ గుర్తింపు పొందిన కళారూపాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, వాటిని ప్రాచుర్యంలోకి తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. తెలంగాణ యువ రాష్ట్రంగా సాంస్కృతిక గుర్తింపును బలోపేతం చేసుకోవడం అవసరమని తెలిపారు. సంస్కృతి సమాజానికి ఆత్మస్వరూపమని, సాంస్కృతిక అవగాహన లేకుండా సమాజం అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు.

మిగతా 2 లో




## అమెరికా వీసా పాలసీల్లో గందరగోళం

### 45శాతం తగ్గిన విద్యార్థుల సంఖ్య

### ఇండియన్ మేనేజ్‌మెంట్ కోరసులకు పెరిగిన డిమాండ్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి27 ప్రజా వీక్షణం:**

ఉన్నత విద్య కోసం అమెరికాకు వెళ్లాలనేది ఒకప్పుడు ఎంతోమంది భారతీయ విద్యార్థుల కల. కానీ.. ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. అమెరికాలో వీసాలపై నెలకొన్న అనిశ్చితి, ట్రంప్ పరిపాలనలో తీసుకుంటున్న నిర్ణయాలు అమెరికాకు వెళ్లి చదువుకోవాలనే భారతీయ విద్యార్థుల ఆశలపై నీళ్లు చల్లాయి.

ప్రజావీక్షణం దినపత్రిక

# దోమల నివారణ, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి

## కేటాయించిన స్థలంలోనే చెత్త వేసేలా అవగాహన

## హోటల్స్‌లో ఫుడ్ సేఫ్టీకి ప్రత్యేక చర్యలు

## అవసరమైతే కిచన్‌లలో సిసి కెమెరాల ఏర్పాటుతో పరిశీలన

## మున్సిపల్ శాఖపై సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు



మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,ఫిబ్రవరి27 ప్రజా వీక్షణం:**

శానిటేషన్, దోమల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు దిశానిర్దేశంచేశారు. మున్సిపల్ అధికారులు మార్క్ చేసిన చోటనే చెత్త వేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేసేందుకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో ఉన్న అన్ని స్ట్రీట్‌లైట్స్‌కు ప్రత్యేక నెంబర్ ఇచ్చి డ్యాష్ బోర్డుకు కనెక్ట్ చేయాలని సూచించారు. టెక్నాలజీ ద్వారా సమస్య తలెత్తిన చోట వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగర పరిధిలో ఫుడ్ సేఫ్టీకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. హోటల్స్‌లోని కిచెన్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని దిశానిర్దేశం చేశారు. తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక మానిటరింగ్ వింగ్ ఎప్పటికప్పుడు పరిశీలించేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశించారు. హోటల్స్‌కి రేటింగ్, సర్టిఫికేట్ ఇచ్చే విధానాన్ని పరిశీలించాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ విషయంలో అడ్వాన్స్‌డ్ ఎక్విప్‌మెంట్ వినియోగించాలని మార్గనిర్దేశం చేశారు. నగరంలోని సిగ్నల్ జంక్షన్స్, సర్కిల్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేసి వర్షపు నీటిని ఒడిసి పట్టాలని సూచించారు. ఇందుకు ముందుగా కొన్ని ఏరియాలను గుర్తించి పైలట్ ప్రాజెక్టుగా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలిని సీఎం రేవంత్‌రెడ్డిసూచన చేశారు.టెక్నాలజీ ద్వారా సమస్య తలెత్తిన చోట వెంటనే పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. హోటల్స్ లోని కిచెన్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానించాలి తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక మానిటరింగ్ వింగ్ ఎప్పటికప్పుడు పరిశీలించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు ముందుగా కొన్ని ఏరియాలను గుర్తించి పైలట్ ప్రాజెక్టుగా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలన్నారు.

## కెనడా ప్రధాని మార్క్ కార్నీ భారతదేశంలో తన

# తొలి అధికారిక పర్యటన

**న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 27,ప్రజా వీక్షణం:**



కెనడా ప్రధాన మంత్రి మార్క్ కార్నీ నేటి నుండి మార్చి 2 వరకు భారతదేశంలో అధికారిక పర్యటన చేస్తారు. ఇది ప్రధాన మంత్రి కార్నీ భారతదేశానికి చేసే మొదటి అధికారిక పర్యటన అవుతుంది. ప్రధాన మంత్రి కార్నీ నేడు ముంబైకి చేరుకుంటారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో, ఆయన వేర్వేరు వ్యాపార కార్యక్రమాల్లో పాల్గొంటారు మరియు భారతదేశంలోని మరియు కెనడియన్ సిఇఒలు, పరిశ్రమ మరియు ఆర్థిక నిపుణులు, ఆవిష్కర్తలు, విద్యావేత్తలు, అలాగే భారతదేశంలోని కెనడియన్ పెన్షన్ నిధులతో సంభాషిస్తారు.ప్రధాన మంత్రి కార్నీ మార్చి 1న న్యూఢిల్లీకి చేరుకుంటారు. మరుసటి రోజు, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మరియు కెనడియన్ ప్రధాన మంత్రి హైదరాబాద్ హౌస్‌లో ప్రతినిధి బృందం స్థాయి చర్చలు జరుపుతారు. భారతదేశం-కెనడా వ్యూహాత్మక భాగస్వామ్యంలోని వివిధ రంగాలలో ఇప్పటివరకు సాధించిన పురోగతిని ఇద్దరు నాయకులు సమీక్షిస్తారు. వాణిజ్యం మరియు పెట్టుబడి, ఇంధనం, కీలకమైన ఖనిజాలు, వ్యవసాయం, విద్య, పరిశోధన మరియు ఆవిష్కరణలు మరియు ప్రజల మధ్య సంబంధాలు వంటి కీలక స్తంభాలలో కొనసాగుతున్న సహకారాన్ని కూడా వారు సమీక్షిస్తారు. ప్రాంతీయ మరియు ప్రపంచ పరిణామాలపై కూడా ఇద్దరు నాయకులు అభిప్రాయాలను మార్పిడి చేసుకుంటారు. ప్రధానమంత్రి మోడీ, ప్రధానమంత్రి కార్నీ కూడా ఈ రోజు సాయంత్రం జరగనున్న ఇండియా-కెనడా జజుూ ల ఫోరమ్ కు హాజరు కానున్నారు. భారతదేశం-కెనడా ద్వైపాక్షిక సంబంధాల సాధారణీకరణలో ఈ పర్యటన ఒక ముఖ్యమైన దశలో ఉందని మా ప్రతినిధి నివేదించారు. ఇద్దరు ప్రధానమంత్రులు ముందుగా ఒకరి ఆందోళనలు మరియు సున్నితత్వాలు, బలమైన వ్యక్తుల మధ్య సంబంధాలు మరియు పెరుగుతున్న ఆర్థిక పరిపూరకరమైన అంశాల ఆధారంగా నిర్మాణాత్మక మరియు సమతుల్య భాగస్వామ్యాన్ని కొనసాగించాలని అంగీకరించారు. నాయకుల మధ్య జరగనున్న సమావేశం భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని భాగస్వామ్యాన్ని నిర్మించడంలో భారతదేశం మరియు కెనడా యొక్క సానుకూల వేగాన్ని మరియు భాగస్వామ్య దృక్పథాన్ని పునరుద్ఘాటించడానికి అవకాశాన్ని అందిస్తుంది.

# లొంగిన మావోయిస్టులకు అండ

మొదటిపేజీ తరువాయి

మావోయిస్టుల అగ్రనేతలతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ క్రమంలో మావోయిస్టుల లొంగుబాటు పాలసీపై సీఎం చర్చించారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరిని పలకరించారాయన. మావోయిస్టుల పునరావాసంపై హామీ ఇచ్చారు. లొంగిపోయిన మావో నేతలపై ఉన్న రివార్డును వెంటనే అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అనుమతిస్తే జైల్లో ఉన్న మావోయిస్టులను కలుస్తామని మావోయిస్టు నేతలు పేర్కొన్నారు. అలాగే , లొంగిపోయిన మావోయిస్టుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. లొంగిపోవ టానికి చొరవ చూపిన ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌కి మావోయిస్ట్ నేతలు ధన్యవాదాలు తెలిపారు. చట్టప్రకారం పునరావాసం, రక్షణ పరమైన సహకారం తమ ప్రభుత్వం అందిస్తుందని భరోసా కల్పించారు. మావోయిస్టుల లొంగుబాటుపై తెలంగాణ అసెంబ్లీలో ప్రకటన చేస్తానని తెలిపారు. మావోయిస్టులతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు బాగున్నాయని మావోయిస్టులు అన్నారు. ఈ ప్రభుత్వ లొంగుబాటు పాలసీ బాగుందని సీఎంకు మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ తెలిపారు. తమ భవిష్యత్ ప్రణాళికలపై సీఎం రేవంత్‌రెడ్డికి మావోయిస్టు అగ్రనాయకులు వివరించారు.

# ఢిల్లీ మద్యం కేసులో అభియోగాలే తప్ప ఆధారాలేవీ

మొదటిపేజీ తరువాయి

ఈ కోర్టు తీర్పును సవాలుచేస్తూ సీబీఐ అధికారులు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ ప్రభుత్వం 2021 నవంబర్ 17న మద్యం పాలసీని తీసుకొచ్చింది. 2022 సెప్టెంబరు చివరికి దానిని వెనక్కి తీసుకుంది. ఈ మధ్యలో మద్యం విధానంలో పలు అవకతవకలు జరిగాయని.. ఆప్ నేతలు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారంటూ ఆరోపణలు వచ్చాయి. ఎక్సైజ్ పాలసీని సవరించేటప్పుడు వీరు అక్రమాలకు పాల్పడ్డారని సీబీఐ, ఈడీలు ఆరోపించాయి. లైసెన్స్‌దారులకు అవసరమైన సాయం చేసి, ప్రతిఫలంగా కొంత మొత్తాన్ని పొందినట్లు దర్యాప్తు సంస్థలు చెప్పాయి. ఈ కుంభకోణంలో భాగంగా ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, ఇతర ఆప్ నేతలు, మాజీ తెలంగాణ ఎంపీ కవితలను అధికారులు అరెస్టు చేశారు. అనంతరం వారు బెయిల్‌పై విడుదలయ్యారు.ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ ఊరట లభించింది. సీబీఐ కోర్టు ఈ కేసునుంచి కేజ్రీవాల్‌ను డిశ్చార్జ్ చేసింది. శుక్రవారం ఢిల్లీ మద్యం పాలసీ కేసుపై ది రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరిపింది. సీబీఐ వేసిన చార్జ్‌షీట్‌లో మెరిట్ లేదని కోర్టు పేర్కొంది.

# జీఐ ఆన్ వీల్స్.. టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం

మొదటిపేజీ తరువాయి

ఈ తరహా కార్యక్రమాలు యువతలో సంప్రదాయ కళలపై ఆసక్తిని పెంచుతాయని, కళాకారులకు గౌరవాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం గవర్నర్ గారి దూరదృష్టి ఫలితమని తెలిపారు. జీఐ ఉత్పత్తుల ప్రాచుర్యం, మార్కెటింగ్ మరియు విస్తరణకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ చర్యల ద్వారా గ్రామీణ కళాకారులకు ఉపాధి అవకాశాలు పెరిగి, ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని చెప్పారు. టీజీఎస్ఆర్టీసీ ద్వారా ఈ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో అమలు చేయడానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పోచంపల్లి ఇక్కత్ వరంగల్ , వరంగల్ తివాచీలు (కార్పెట్లు), కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ, నారాయణపేట్ చీరలు, చెరియల్ స్క్రోల్ పెయింటింగ్స్, నిర్మల్ పెయింటింగ్స్ వంటి తెలంగాణకు చెందిన ఆరు ప్రముఖ జీఐ హస్తకళలను బస్సులపై ప్రత్యేకంగా ప్రతిష్ఠించారు. ఈ కళారూపాలు తెలంగాణ కళాకారుల నైపుణ్యానికి ప్రతీకలుగా నిలుస్తూ, ప్రజా రవాణా ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం పొందనున్నాయి. ప్రజా రవాణా వ్యవస్థను సృజనాత్మక వేదికగా మలచి, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రజలకు చేరవేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా చేపట్టటం జరిగిందని మంత్రి స్పష్టం చేశారు. మేనేజింగ్ డైరెక్టర్ నాగి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించే ఈ కార్యక్రమం గవర్నర్ గారి ఆలోచనల ఫలితమని తెలిపారు. బస్సులపై జీఐ కళారూపాలను ప్రదర్శించడం ద్వారా సంస్కృతిని ప్రజలకు చేరువ చేయడంతో పాటు కళాకారులకు ప్రోత్సాహం అందించడమే లక్ష్యమని చెప్పారు. బస్సులపై ప్రదర్శించిన డిజైన్లను జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థులు రూపొందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నగదు బహుమతులు మెమొంటోలు అందజేశారు. జీఐ గుర్తింపుల సాధనలో సేవలందించిన సుభజిత్ సహా ప్రత్యేకంగా సన్మానించారు. ఆరు జీఐ కళారూపాలకు చెందిన కళాకారులను కూడా ఘనంగా సత్కరించారు.తదనంతరం గవర్నర్ , మంత్రి , జిల్లా కలెక్టర్ టీజీఎస్ఆర్టీసీ అధికారులు కలిసి జీఐ హస్తకళలతో అలంకరించిన ప్రత్యేక బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ÷బిగోళిక సూచిక (జీఐ) అనేది ఒక ప్రాంతానికి ప్రత్యేకమైన ఉత్పత్తి లక్షణాలు, నైపుణ్యం, సంప్రదాయాన్ని ప్రతిబింబించే సమిష్టి మేధో సంపత్తి హక్కు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి 18 జీఐ గుర్తింపు పొందిన ఉత్పత్తులు ఉన్నాయి. జీఐ గుర్తింపు ద్వారా సంప్రదాయ కళలు, వారసత్వాన్ని సంరక్షించడం, నకిలీలను నివారించడం, కళాకారులకు గుర్తింపు కల్పించడం, వారి జీవనోపాధిని స్థిరంగా నిలుపుటకు దోహదపడుతుంది. కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు రాజశేఖర్ , శ్రీ ఖుస్రో షా ఖాన్, రీజినల్ మేనేజర్లు శ్రీలత , సుధ పరిమళ , జేఎన్ఏఎఫ్ఏయూ ప్రతినిధులు, కళాకారులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తమిళనాట ఒకే విడతలో ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి

ఎస్ఐఆర్‌తో పెద్ద ఎత్తున ఓటర్లను జాబితా నుంచి తొలగించనున్నట్టు కొన్ని రాజకీయల పార్టీలు విమర్శించినప్పటికీ, ఓటర్ల జాబితా ప్రక్షాళన విషయంలో ఈసీ అధికారులు ఎంతో ప్రొఫెషనలిజం కనబరిచారని ప్రశంసించారు. ఇటీవల కాలంలో ఏమాత్రం పొరపాట్లకు తావీయకుండా బీహార్ ఎన్నికలు జరిగాయని, అంతకు మించి మరింత మెరుగ్గా తమిళనాడులో ఎన్నికలు నిర్వహిస్తామని, సరికొత్త రికార్డు సృష్టిస్తామని తెలిపారు. ఓట్ల లెక్కింపు పక్రియ పూర్తయిన ఏడు రోజుల వరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో నమోదైన ఓట్లతో వీవీపాట్ల స్లిప్పులను వెర్గి÷ చేసుకోవడానికి అభ్యర్థులను అనుమతిస్తామని సీఈసీ తెలిపారు. అయితే ఇందుకు కొంత మొత్తం చెల్లించాలని అన్నారు. ఈవీఎం రౌండ్లకు ముందు పోస్టల్ బ్యాలెట్లను రెండు రౌండ్లు కౌంటింగ్ జరుపుతామని చెప్పారు.

# జూబ్లీహిల్స్ ఫ్లై ఓవర్ పనులు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

ఇందులో భాగంగా కేబీఆర్ పార్క్ చుట్టూ ఏడు ౹÷÷-లఓల్గ÷వర్లు, ఏడు అండర్ పాసుల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఈ రోజు పనులు మొదలయ్యాయని పేర్కొన్నారు. ఇవాళ నుంచి నిర్మాణ పనుల కారణంగా ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని సీపీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. ఇప్పటికే వాహనదారులకు పలు సూచనలు చేశామని అన్నారు. రెండు సంవత్సరాల్లో నిర్మాణ పనులు పూర్తి చేయాలని ప్లాన్ చేశామని తెలిపారు. నిర్మాణ సమయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎ÷-లాన్ చేశామని చెప్పుకొచ్చారు.౹÷÷-లఓల్గ÷వర్ నిర్మాణ సమయంలో ప్రజలు సహకరించాలని కోరారు. వివిధ ప్రాంతాల్లో నిర్మాణ పనులు దశల వారీగా జరుగుతాయని వెల్లడించారు. రాత్రి వేళ ఎక్కువగా పనులు చేయాలని నిర్మాణ సంస్థలను కోరామని అన్నారు. బేస్‌మెంట్ పూర్తి అయితే తర్వాత ట్రాఫిక్ ఆంక్షలు సవరించే అవకాశం ఉంటుందని తెలిపారు. 7 అండర్ పాసులు, 7౹÷÷-ల ఓవర్లు అందుబాటులోకి వస్తే ఆయా రోడ్లు సిగ్నల్ ఫ్రీగా మారుతాయని హైదరాబాద్ సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. బీఆర్ పార్కు చుట్టూ 7 ఫ్లై ఓవర్లు, ఏడు అండర్ పాసుల నిర్మాణం ప్రారంభమైందని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ తెలిపారు. ఈ సందర్భంగా జోయల్ డేవిస్ మాట్లాడుతూ నిర్మాణ పనులను దృష్టిలో ఉంచుకొని వాహనదారులకు ట్రాఫిక్ అడ్వైజరీ జారీ చేశామని అన్నారు. పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వైపు వెళ్లే వాహనాలు శ్రీనగర్ కాలనీ, ఇంద్రానగర్ బస్తీ మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వెళ్లాలని జోయల్ డేవిస్ సూచించారు. మాసబ్ ట్యాంక్ నుంచి కేబీఆర్ పార్కు మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వెళ్లే వాహనాలు రోడ్ నెంబర్- 45 మీదుగా వెళ్లాలని అన్నారు. రెండున్నర నెలలపాటు బంజరాహిల్స్ రోడ్ నెంబర్-2లో పిల్లర్స్ పనులు కొనసాగుతాయిని వివరించారు. రెండున్నర నెలలపాటు కొంత ట్రాఫిక్ సమస్య ఉంటుందని.. పరిస్థితులను బట్టి ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని వెల్లడించారు. పీక్ అవర్స్‌లో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని తెలిపారు. నిర్మాణ పనులు ప్రారంభమైనందున వాహనదారులు పోలీసులకు సహకరించాలని జోయల్ డేవిస్ కోరారు.

# అమెరికా వీసా పాలసీల్లో గందరగోళం

మొదటిపేజీ తరువాయి

గ్రాడ్యుయేషన్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన శ్వేతపత్రంలోని అంశాలు ఈ విషయాన్ని స్పష్టం చేశాయి. అమెరికా యూనివర్సిటీల్లో చదువుతున్న భారతీయ విద్యార్థుల సంఖ్య ఆగస్ట్ 2025 నాటికి 45 శాతం తగ్గిందని శ్వేతపత్రంలో స్పష్టం చేసింది. అయితే.. మరో ఆసక్తికర విషయం ఏంటంటే.. ఇండియన్ గ్రాడ్యుయేషన్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్స్‌కు దరఖాస్తుల సంఖ్య అంతర్జాతీయంగా 25 శాతం పెరగడం విశేషం. వీసా పాలసీల్లో నెలకొన్న సమస్యలు, గందరగోళం కారణంగా.. ఉత్తర అమెరికా స్టడీ కారిడార్ ఆధిపత్యం దారుణంగా పడిపోయింది. ఈ పరిణామం.. ఆసియా దేశాలకు, ఐరోపా దేశాలకు అనుకూలంగా మారింది. అంతర్జాతీయంగా ఆసియా, ఐరోపా దేశాల్లో విదేశీ విద్యార్థుల దరఖాస్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. కెనడా, అమెరికా, జఐలో వీసా విధానంలో మార్పులు, రాజకీయ పరిస్థితులు వీసా దరఖాస్తులు తగ్గడానికి ప్రధాన కారణాలుగా చెబుతున్నారు. అమెరికాలో చదువుకోవాలనుకునే మన దేశ విద్యార్థులకు ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్? ట్రంప్ తీసుకున్న నిర్ణయాలు కష్టాలు తెచ్చిపెడుతున్న సంగతి తెలిసిందే. వీసా రూల్స్?ను కఠినతరం చేయడం, వలస చట్టాలకు ట్రంప్?పదును పెట్టడంతో అక్కడ చదువుకోవాలనుకునే వారికి ఈ నిర్ణయాలు తలనొప్పిగా మారాయి. గతంలో ఎన్నడూ లేనంతగా విద్యార్థుల వీసాలు తిరస్కరణకు గురవుతున్నాయి. వీసా వచ్చినవాళ్లు అక్కడ చదువుకుందామని అనుకున్నా.. ఆ చదువుల ఖర్చు తడిసి మోపెడవుతున్నది. ఇటు పార్ట్? టైం జాబ్?లు చేసుకోవడానికీ అవకాశాలు లేకుండా పోతుండడంతో అమెరికా మీద స్టూడెంట్స్? ఆశలు వదిలేసుకుంటున్నారు. ఆ దేశానికి బదులు ఇతర దేశాలపై ఆసక్తి చూపిస్తున్నారు.అమెరికాలో ఫీజులు కూడా భారంగా మారుతున్నాయి. గత ఐదేండ్లతో పోలిస్తే అక్కడ చదువుల ఖర్చులు రెట్టింపయ్యాయి. ప్రస్తుతం ప్రైవేట్?వర్సిటీల్లో చదవాలంటే రూ.40 లక్షల దాకా ఖర్చు చేయాల్సి వస్తున్నది. గతంలో రూ.25 లక్షల వరకు ఖర్చయ్యేది. ప్రభుత్వ వర్సిటీల్లో చదివేందుకు రూ.17 లక్షల దాకా ప్రస్తుతం ఖర్చు చేయాల్సిన పరిస్థితులున్నాయని, గతంలో అందులో సగమే ఉండేదని స్టూడెంట్స్ చెబుతున్నారు. ఇప్పుడు తిండి తిప్పలు, ఇతరత్రా ఖర్చులకూ ఏటా రూ.12 లక్షలు, హెల్త్? ఇన్సూరెన్స్?కు మరో రూ.లక్షన్నర దాకా ఖర్చు చేయాల్సి వస్తున్నదని అంటున్నారు.

# ఓటర్ల జాబితా సవరణ పేరుతో బీజేపీ కుట్ర చేస్తోంది

మొదటిపేజీ తరువాయి

**తెలంగాణ ఫిబ్రవరి27 ప్రజా వీక్షణం**

ప్రధాని నరేంద్ర మోదీకి ఇజ్రాయెల్ పట్ల ఉన్న ప్రేమ వెనుక బలమైన భావజాలం ఉందని, ఆర్ఎస్ఎస్ మరియు జియోనిస్టుల సిద్ధాంతాలు రెండూ ద్వేషం పునాదిగానే సాగుతాయని ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మసీదు-ఏ-చౌక్‌లో జరిగిన 'జల్సా-ఏ-యామ్-ఉల్-ఖురాన్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు.గాజాలో 73,000 మంది పాలస్తీనియన్ల మరణానికి కారణమైన ఇజ్రాయెల్ ప్రభుత్వానికి ప్రధాని మోదీ బహిరంగ మద్దతు తెలపడం దేశ ప్రయోజనాలకు విరుద్ధమని ఒవైసీ అన్నారు. అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుపై అరెస్ట్ వారెంట్ జారీ చేసిందని, ఆయన యూరప్ కూడా వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు. అలాంటి యుద్ధ నేరస్తుడిని ఆలింగనం చేసుకోవడం ద్వారా పాలస్తీనాకు భారత్ ఇన్నాళ్లుగా ఇస్తున్న మద్దతుకు మోదీ తూట్లు పొడిచారని విమర్శించారు. ఇజ్రాయెల్ అనేది ప్రపంచంలోనే ఏకైక జాత్యహంకార దేశమని, వెస్ట్ బ్యాంక్, గాజాలను బహిరంగ జైళ్లుగా మార్చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చారిత్రక అంశాలను ప్రస్తావించిన ఒవైసీ, ఆర్ఎస్ఎస్, జియోనిస్టుల మధ్య బంధం చాలా పాతదని ఆరోపించారు. 1960లలో జనసంఘ్ ప్రతినిధులు, 1973లో గోపాల్ గాడ్సే ఇజ్రాయెల్ కాన్సుల్ జనరల్‌ను కలిసి ముస్లిం వ్యతిరేక అజెండాపై చర్చించారని ఆయన గుర్తు చేశారు. బంగ్లాదేశ్ అంశంపై స్పందిస్తూ.. అక్కడ హిందువుల రక్షణను తాము కూడా కోరుకుంటున్నామని, అయితే శరణార్థిగా ఉన్న షేక్ హసీనాను తిరిగి బంగ్లాదేశ్ పంపిస్తే ఆ సమస్య పరిష్కారమవుతుందని సూచించారు.

# ఆమ్ ఆద్మీని దెబ్బతీసే కుట్ర

మొదటిపేజీ తరువాయి

ఆమ్ ఆద్మీ పార్టీని నాశనం చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమిత్‌షా కుట్ర పన్నారని, ఇప్పుడు దేశానికి వారు క్షమాపణ చెప్పాలని ఆప్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఢిల్లీ మద్యం కేసులో కేజ్రీవాల్ సహా 23 మంది నిందితులకు ప్రత్యేక కోర్టు విముక్తి కల్పించిన అనంతరం ఆయన తొలిసారి మీడియా ముందుకు వచ్చారు. ఢిల్లీలో మళ్లీ ఎన్నికల జరపాలని మోదీకి సవాలు విసిరారు.'ఏళ్ల తరబడి నేను నిజాయితీని కూడబెట్టుకున్నాను, డబ్బులు కాదు. అవినీతి, అవకతవకలకు పాల్పడలేదు. సీఐబీ, ఈడీ నాపై దాడి చేశాయి. ప్రాథమిక ఆధారాలు లేకుండా అరెస్టు చేశారు. ఇవాళ కోర్టు 600 పేజీల తీర్పులో ఈ కేసులో చిన్న సాక్ష్యం కూడా లేదని తేల్చిచెప్పింది. ఆమ్ ఆద్మీ పార్టీని అంతం చేయడానికి ఇద్దరు వ్యక్తులు... మోదీ, అమిత్‌షా కుట్ర పన్నారు. ఇవాళ ఆ ఇద్దరూ దేశానికి క్షమాపణలు చెప్పాలి' అని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీకి మళ్లీ ఎన్నికలు జరిపాలని, ఇందుకు మోదీ సిద్ధమేనా అని కేజ్రీవాల్ సవాలు విసిరారు. ఎన్నికల్లో 10 సీట్లకు మించి వాళ్లు గెలిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు. కోర్టు తీర్పు అనంతరం కేజ్రీవాల్ సహా పార్టీ నేతలు రోడ్‌షో నిర్వహించారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నా..

# నడిగడ్డ బిఆర్ఎస్ వెనకే

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్లకు తెలంగాణ భవన్‌లో సన్మానించారు. సర్పంచ్ ఎన్నికల నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. ఆలంపూర్, ఐజ, గద్వాల, వడ్డేపల్లి ప్రాంతాల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు అందించిన మద్దతు విశేషమని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. నాగర్‌కర్నూల్‌లో రెండు నెలల పాప మరణ ఘటన, కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ వంటి ఘటనలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఖమ్మం వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలు ప్రజలను రోడ్డున పడేసిన దారుణ చర్యలని ఆక్షేపించారు. కేసీఆర్ నాయకత్వంలో గతంలో అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెడ్లలా ముందుకు సాగాయని, కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి, అరాచకం జోడెడ్లుగా మారాయని విమర్శించారు. చెక్ డ్యామ్‌లు పేల్చడం, ఫ్లలె ప్రకృతి వనాల్లో చెట్ల నరుకులు వంటి చర్యలు రాష్ట్రాన్ని వెనక్కి నెడుతున్నాయని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని, రైతు బంధు, ఎరువుల సరఫరా వంటి అంశాల్లో రైతులను తీవ్రంగా నిరాశపరిచిందని పేర్కొన్నారు. ప్రజలకు ఇప్పుడు కాంగ్రెస్ నిజ స్వరూపం అర్థమైందన్నారు.ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామి రెడ్డి ప్రజల సమస్యలపై అంకితభావంతో పనిచేసే నాయకుడని, ఎమ్మెల్యే విజయుడు కూడా అదే తత్వాన్ని కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు చేస్తుందని ముందుగానే హెచ్చరించిన కేటీఆర్, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోసారి కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# బిఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు అబద్ధం

మొదటిపేజీ తరువాయి

మమ్మల్ని అడ్డుకుని బీఆర్ఎస్ నాయకులు దాడులు చేశారని ఫైర్ అయ్యారు. బాల్క సుమన్ ట్రాఫిక్ కోన్‌ను మా కార్లపై విసిరాడని.. కావాలనే మాపై ఉద్దేశ్యపూరితంగా దాడులు చేశారని అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో జరిగిన దాడి ఘటనపై మంత్రి వివేక్ వెంకటస్వామి స్పందించారు. కావాలనే బీఆర్ఎస్ నాయకులు మాపై ఉద్దేశ్య పూర్వకంగా దాడులు చేశారన్నారు. బీఆర్ఎస్ నాయకుల దాడిలో ఒక కానిస్టేబుల్‌కు తల పగిలి తీవ్ర గాయాలు అయ్యాయని.. అలాగే కాంగ్రెస్ కార్యకర్త కూడా గాయపడ్డారని తెలిపారు. శుక్రవారం చెన్నూరులో మంత్రి వివేక్ మీడియాతో మాట్లాడుతూ.. క్యాతనపల్లి మున్సిపాలిటీ పాలక వర్గ ఎన్నికను అడ్డుకుంటున్నానని నాపై దుష్ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఓటు వేసే హక్కును బాల్క సుమన్ హరించారని.. ఈ సారి ఎలాంటి బెదిరింపులకు పాల్పడకుండా ప్రజా పాలనను నడిపించామన్నారు. నేను ఎప్పుడు వయిలెన్స్‌ను ప్రోత్సహించనన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే కాలంలో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. బీఆర్ఎస్ శ్రేణుల దాడిలో కానిస్టేబుల్?కు తీవ్ర గాయాలు కావడంతోనే బాల్క సుమన్?ను అరెస్ట్ చేశారని.. కానీ ఇందులో నా పాత్ర ఉందని బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో ఎమ్మెల్యేగా పని చేసిన బాల్క సుమన్ ఒక ఎమ్మెల్యేపై స్వయంగా దాడి చేయడం సిగ్గు చేటన్నారు. హరీష్ రావు, కేటీఆర్ జైలుకు వెళ్లి సుమన్ పరామర్శిస్తున్నారు.. అంటే వారు దాడులను ప్రోత్సహిస్తున్నారనే అర్థమన్నారు. చట్టవ్యతిరేక పనులు ఎవరూ చేసిన చట్టం తన పని తాను చూసుకుంటుందని పేర్కొన్నారు.

# విద్యా కమిషన్‌లో విద్యావేత్తలేరీ ?

మొదటిపేజీ తరువాయి

బేసిక్ పాఠాలు చెప్పిన అనుభవం ఉన్న విద్యావేత్త ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు. కమిషన్ ఇచ్చిన నివేదికపై హరీష్ రావు ఎక్స్ వేదికగా స్పందించారు. అసలు విద్యావేత్తలే లేని కమిటీని వేసి, వారితో విద్యా విధానంపై నివేదిక ఇప్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. విద్యా కమిషన్‌లో అసలైన విద్యావేత్తలు ఎక్కడ అని ప్రశ్నించారు. జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ బ్యాక్ గ్రౌండ్ ఉన్న ఇద్దరు ప్రొఫెసర్లు మినహా, ఎడ్యుకేషన్ లో పీహెచ్‌డీ చేసిన వాళ్లు కానీ, స్కూల్ సిలబస్ తయారీలో, కోర్ సైన్స్ సబ్జెక్టుల్లో పట్టున్న వాళ్లు కానీ ఈ కమిటీలో ఒక్కరైనా లేరని పేర్కొన్నారు. ఈ కమిటీ చైర్మన్ ఒక రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అని పైగా ఆయనొక ఇంజనీర్ అని అన్నారు. ఆఫీసులు నడపడం వేరు. చదువులు చెప్పడం వేరు. పరిపాలనలో అనుభవం ఉన్నంత మాత్రాన. పిల్లల సైకాలజీ, పాఠాలు చెప్పే పద్ధతుల మీద పూర్తి అవగాహన ఉన్నట్టా. తెలంగాణ విద్యా భవిష్యత్తును మార్చేంత అర్హత, నైపుణ్యం ఈ కమిటీకి ఉందని మీరు నిజంగానే నమ్ముతున్నారా అంటూ ప్రశ్నించారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే అత్యంత కీలకమైన విద్యా కమిషన్‌లో విద్యావేత్తలు, అనుభవం ఉన్న టీచర్లు, పిల్లల మనస్తత్వం తెలిసిన చైల్డ్ సైకాలజిస్టులు, సబ్జెక్ట్ నిపుణులు లేకుండానే రాష్ట్రానికి ఏకంగా ఒక కొత్త విద్యా విధానాన్ని తయారు చేయొచ్చనే గొప్ప ఆలోచన మీకే దక్కుతుందని పేర్కొన్నారు.సిలబస్ ఎలా ఉండాలి, బోధనా పద్ధతులు ఎలా ఉండాలి అనేది గ్రౌండ్ లెవెల్లో పాఠాలు చెబుతున్న సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్స్ కు తెలుస్తుంది కానీ.. అసలు ఆ సంబంధమే లేని అధికారులకు, వేరే రంగాల వారికి ఎలా తెలుస్తుందని నిలదీశారు. విద్యావ్యవస్థ మీద కనీస అవగాహన లేకుండా, అర్హత లేని వారితో ప్రయోగాలు చేయడం అంటే తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటమేనని అన్నారు. విద్యాశాఖను ముఖ్యమంత్రి ఎంత నిర్లక్ష్యంగా గాలికి వదిలేశారో చెప్పడానికి ఈ కమిటీ ఏర్పాటే ఒక ఉదాహరణ అని విమర్శించారు. కొత్త విద్యా విధానం విషయంలో తెలంగాణలోని విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లు పారదర్శకతను కోరుకుంటున్నారని తెలిపారు. గడిచిన రెండేండ్లుగా విద్యాశాఖను గాలికి వదిలేసి, సబ్జెక్ట్ తెలిసిన విద్యావేత్తలకు ఈ బాధ్యత అప్పగించకుండా, సంబంధం లేని వారితో కమిటీ వేసి కాలయాపన చేసి ఏం సాధించినట్లని ఆరోపించారు.

# కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి ఎక్సైజ్ రిటైర్డ్ ఉద్యోగుల ఆసరా

### ఒకరోజు పెన్షన్ రూ. 2.80 లక్షల చెక్కు అందజేత

### త్వరలోనే 2,500 మంది ఎక్సైజ్ కానిస్టేబుళ్ల బదిలీలు: మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి

**హైదరాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 27 ప్రజా వీక్షణం :**

విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి ఎక్సైజ్ శాఖ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ అండగా నిలిచింది. అసోసియేషన్ సభ్యులు తమ ఒక రోజు పెన్షన్ మొత్తాన్ని విరాళంగా ప్రకటించారు. ఈ మేరకు రూ. 2. 80 లక్షల చెక్కును ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సౌమ్య కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కష్టకాలంలో ఉన్న ఒక సహోద్యోగి కుటుంబానికి విశ్రాంత ఉద్యోగులు తమ పెద్ద మనసుతో అండగా నిలవడం అభినందనీయమని కొనియాడారు. అంకితభావంతో పనిచేస్తూ ప్రాణాలు కోల్పోయిన సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం ఇప్పటికే రూ. కోటి ఆర్థిక సాయంతో పాటు, ఆమె సోదరుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించిందని గుర్తుచేశారు. మాదకద్రవ్యాల నియంత్రణలో ఎక్సైజ్ సిబ్బంది కృషిని ప్రభుత్వం గుర్తిస్తుందని, వారికి అన్నివేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో గంజాయి, అక్రమ మద్యంపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు ముకుంద రెడ్డి, ప్రతినిధులు విష్ణు స్వరూప్ రెడ్డి, నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, సౌమ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





**వారంలోగా ఎక్సైజ్ బదిలీలు**

ఎక్సైజ్ శాఖలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బదిలీల ప్రక్రియకు మోక్షం లభించనుందని, మంత్రి జూపల్లి వెల్లడించారు. వారం రోజుల్లోగా సుమారు 2,500 మంది కానిస్టేబుళ్ల బదిలీలను పూర్తి చేస్తామని, అనంతరం ఇతర హోదాల్లోని అధికారుల బదిలీలను దశలవారీగా చేపడతామని వివరించారు.

**కుమ్మెర ఘటన బాధకరం**

నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లికార్జున స్వామి జాతరలో చిన్నారి మృతి చెందడం పట్ల మంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు ప్రధాన నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారని, మిగిలిన వారి కోసం గాలిస్తున్నారని తెలిపారు.

**పర్యాటక రంగంలో నూతన ఒరవడి**

తెలంగాణను దేశీ, విదేశీ పర్యాటకులకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చేందుకు మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. నూతన పర్యాటక విధానం ద్వారా వాటర్ స్పోర్ట్స్, ఎకో, వెల్నెస్ టూరిజంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. పర్యాటక ప్రాంతాలకు వెళ్లే రహదారుల వెంట పర్యాటకులకు సమాచారం అందించే సైన్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

# ప్రభుత్వ టీచర్ల జీతాలు ఎక్కువ ఉన్నాయ్!

**(హైదరాబాద్ ప్రజా వీక్షణం దినపత్రిక )**

వారి జీతాలు, అలవెన్సులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు భారంగా ఉన్నాయి.. తగ్గించండిప్రైవేట్ కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా తీసేయాలిరేవంత్ రెడ్డికి విద్యా కమిషన్ నివేదికప్రభుత్వ టీచర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది జీతాలు మార్కెట్ ప్రమాణాల కంటే ఎక్కువగా ఉన్నాయని, వాటిని సమీక్షించి క్రమబద్ధీకరించాలని రేవంత్ రెడ్డికి నివేదిక అందజేసిన విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి వారికి పెరుగుతున్న జీతాలు, అలవెన్సులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు భారంగా మారాయని, దీంతో విద్యారంగం బలోపేతం చేయడం కష్టంగా మారుతుందని నివేదికటీచర్ల జీతాలు తగ్గించడం ద్వారా మిగిలిన నిధులతో స్కూళ్లకు మౌలిక సదుపాయాలు కల్పించవచ్చని నివేదికలో పేర్కొన్న విద్యా కమిషన్ ప్రైవేట్ కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా తీయాలని రేవంత్ రెడ్డికి విద్యా కమిషన్ సిఫార్సు




# ఉద్యమకారుల హామీలను వెంటనే అమలు చేయాలి

**వైరా నియోజకవర్గం ఫిబ్రవరి 27 ప్రజా వీక్షణం:**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కొరకు ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అభయహస్తం, ఆరు గ్యారెంటీ ల పథకంలో భాగంగా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ ఏన్కూర్ మండలంలోని తెలంగాణ ఉద్యమకారులు శుక్రవారం మండల తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఉద్యమకారులకు ఆరు గ్యారెంటీలలో భాగంగా అభయాసం పథకమును అమలు చేయడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారులు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించిన ఫలితంగా ఉద్యమకారుల తరపున వాదించిన న్యాయవాది కరుణాకర్ రెడ్డి వాదనలను అంగీకరించి జస్టిస్ విజయ సేన రెడ్డి తీర్పు మేరకు అభయ హస్తంలో అప్లై చేసుకున్న తెలంగాణ ఉద్యమకారులను వెంటనే 250 గజాల స్థలం, ఇళ్ల, పెన్షన్ తదితర సౌకర్యాలను కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు గిదిగిరి సత్యనారాయణ, ఇటికల రాజు, కొండే వెంకటేశ్వర్లు, కొంటూ సాంబయ్య, ఇంజన్ దేవదాసు, గణేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో బిసి కుటుంబం పై జరిగిన సంఘటనపై అగ్రవర్ణాల దాడిని ఖండిస్తూ సంగారెడ్డి జాతీయ బీసీ సంక్షేమ సంఘం.

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి 27 ప్రజా వీక్షణం :**

ఈరోజు కలెక్టర్ కలిసి ఆ దాడి చేసిన దోషులను కఠినంగా శిక్షించాలనిమరియు ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత కుటుంబానికి కోటి రూపాయలను తక్షణమే బాధిత కుటుంబానికి ఇవ్వాలని వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ప్రభు గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గోకుల కృష్ణ ఎం శేఖర్ సురేందర్ న్యాయవాది జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల మల్లికార్జున పాటిల్ కార్యదర్శులు గౌలీశ్వర్ శ్రీనివాస్ మేపి మానస ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు



# చెన్నూరులో మృతిచెందిన ఒద్ది కిరణ్ కుటుంబాన్ని పరామర్శించిన

### మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి

**మంచిర్యాల జిల్లా,ఫిబ్రవరి 27,ప్రజా వీక్షణం**

చెన్నూరు పట్టణ కేంద్రంలో ఇటీవల మృతిచెందిన ఒద్ది కిరణ్ కుటుంబ సభ్యులను రాష్ట్ర కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. జి.వివేక్ వెంకటస్వామి పరామర్శించారు.ఈ సందర్భంగా మంత్రి కిరణ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి దుఃఖాన్ని పంచుకున్నారు.ఈ క్లిష్ట సమయంలో ప్రభుత్వం కుటుంబానికి అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.అవసరమైన సహాయ సహకారాల కోసం అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఫెర్టిలైజర్స్ షాపులకు నోటీసులు జారీ చేసిన వ్యవసాయ అధికారి లావణ్య

**మల్లాపూర్,ఫిబ్రవరి 27,ప్రజా వీక్షణం:**



మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్, రేగుంట, సిరిపూర్ గ్రామాలలో ఫెర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి లావణ్య ఈ తనిఖీలో భాగంగా సరైన ధ్రువపత్రాలు లేకుండా అమ్ముతున్న పురుగు మందు దుకాణాలలో నిల్వ ఉన్నందుకు గాను చిట్టాపూర్ లింగారెడ్డి ఫెర్టిలైజర్ లో 150000 రూపాయలు విలువ గల మందులు, రేగుంట రాహుల్ ఫెర్టిలైజర్స్ నందు 12100 రూపాయలు విలువ గల మందులు, సిరిపూర్ రైతు డిపో లో 4500 రూపాయల విలువ గల మందులను సరైన ధ్రువపత్రాలు లేనందున నిలిపివేయలి అని నోటీసులు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఫెర్టిలైజర్ షాప్ డీలర్లు తప్పనిసరిగా అనుమతి పత్రాలు అందరికీ కనబడేలా గోడకి తగిలించాలి. స్టాక్ బోర్డు తప్పనిసరిగా వ్రాయాలి.స్టాక్ రిజిస్టర్ ప్రతిరోజు మెయింటైన్ చేయాలి. ప్రతి రైతుకు తప్పనిసరిగా నగదు రసీదు ఇవ్వాలి. రసీదులో రైతు సంతకాలు తీసుకోవాలి. ప్రతినెలా ఒకటో తారీకున మీ లావాదేవీలను రాతపూర్వకంగా వ్యవసాయ అధికారి కార్యాలయంలో సమర్పించాలి. అని వ్యవసాయ అధికారి లావణ్య తెలియజేశారు.

# టేక్మాల్ మండలానికి వరాల జల్లురెండు గ్రామ పంచాయతీ భవనాల మంజూరు

**టేక్మాల్, ఫిబ్రవరి 27, ప్రజా వీక్షణం**

మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని గిరిజన తండాల అభివృద్ధికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మరోసారి తన నిబద్ధతను చాటుకున్నారు. మండలంలోని సంగ్యా తండా సర్మోనికుంట తండా గ్రామ పంచాయతీలకు నూతన భవనాలు మంజూరు చేయాలని ఆయా గ్రామాల సర్పంచులు సక్రు నాయక్, రేణుక రంగ్ లాల్ గారు మంత్రిని కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు. మంజూరైన నిధులు: ఒక్కో పంచాయతీ భవనానికి రూ. 20 లక్షల చొప్పున, మొత్తం 40 లక్షల రూపాయలను మంత్రి గారు తక్షణమే మంజూరు చేశారు. మంజూరైన నిధులతో చేపట్టనున్న భవన నిర్మాణ పనులకు మండల కాంగ్రెస్ నాయకులు మరియు అధికారులు ఘనంగా శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు ఈ కార్యక్రమంలో టేక్మాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్, మాజీ అధ్యక్షులు సుబేదార్ మణికిషన్, జోగిపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లంపల్లి సత్యనారాయణ, మరియు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భక్తుల కిషోర్ పాల్గొన్నారు.వీరితో పాటు హసన్ మహమ్మద్ పల్లి సర్పంచ్ చందు నాయక్, నాయకులు రవి, సాయిబాబా, సాయిలు, చందర్, శంకర్, రమేష్, ఏఈ రమేష్, మరియు పంచాయతీ కార్యదర్శులు నర్సింలు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ దాడిలో గాయపడిన కాంగ్రెస్ కార్యకర్త జావిద్ ఖాన్‌ను పరామర్శించిన

### రాష్ట్ర కార్మిక మరియు మైనింగ్ శాఖ మంత్రి డా.జి.వివేక్ వెంకటస్వామి

**మంచిర్యాల జిల్లా, ఫిబ్రవరి 27,ప్రజా వీక్షణం**



మంచిర్యాల జిల్లా,క్యాతనపల్లి లో ఇటీవల బిఆర్ఎస్ నాయకులు జరిపిన దాడిలో గాయపడిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జావిద్ ఖాన్‌ను రాష్ట్ర కార్మిక మరియు మైనింగ్ శాఖ మంత్రి డా.జి.వివేక్ వెంకటస్వామి మందమర్రి లో పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని,ధైర్యం చెప్పారు.ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి పలు ముఖ్యాంశాలను వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల కోసం ఏటిసి సెంటర్లలో హార్టికల్చరల్, అగ్రికల్చరల్ కోర్సులను ప్రవేశ పెట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.ఏటిసి సెంటర్లలో చదివే ప్రతి విద్యార్థికి రూ.2,000 స్కాలర్షిప్ అందిస్తామని చెప్పారు.చెన్నూరు నియోజకవర్గంలో ఇప్పటికే 3,500 ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలకు మంజూరు చేశామని,రాబోయే ఏప్రిల్ నెలలో మరో 2,000 ఇండ్లను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు.ఇంటింటికి తాగునీరు అందించేందుకు అమృత్ పథకం కింద రూ.100 కోట్లతో పనులు జరుగుతున్నాయని,ఆరు నెలల్లో పూర్తిచేసి ప్రతి ఇంటికి తాగునీరు అందేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.ఎండాకాలంలో తాగునీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో తక్షణ చర్యలు తీసుకుని ప్రజలకు నీరు అందించాలని సూచించినట్లు చెప్పారు.గత బిఆర్ఎస్ హయంలో డ్రైనేజీ కాలువలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని ఆరోపించిన మంత్రి,వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వెల్లడించారు.



# దుర్గా మాత ఆలయ ప్రథమ వార్షికోత్సవం

### - భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం

**సంగారెడ్డి జిల్లా,ప్రతినిధి, ఫిబ్రవరి 27 ప్రజా వీక్షణం :**

సంగారెడ్డి పట్టణం 7వ వార్డులోని కల్వకుంట ప్రాంతంలో ఉన్న దుర్గా మాత దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పిస్తూ ఊరువాడ కదిలివచ్చి అమ్మవారిని భక్తితో దర్శించుకున్నారు. అమ్మవారి పాటలు, డప్పు చప్పుళ్లతో గ్రామమంతా భక్తిమయ వాతావరణంతో మార్మోగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ వంశీ యాదవ్, గ్రామ పెద్దలు శేఖర్, వెంకటేశం మాట్లాడుతూ అమ్మవారి కృప 7వ వార్డు ప్రజలతో పాటు సంగారెడ్డి ప్రజలందరిపై ఉండాలని, గ్రామాన్ని చల్లగా చూడాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



# టేకుమట్లలో మాజీ సర్పంచ్ తండ్రి మరణం,కుటుంబ సభ్యులను పరామర్శించిన

### తెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు మైనింగ్ శాఖ మంత్రి డా.వివేక్ వెంకట స్వామి

**మంచిర్యాల జిల్లా,ఫిబ్రవరి 27,ప్రజా వీక్షణం**

చెన్నూరు నియోజకవర్గం జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తండ్రి గోనె పోషం ఇటీవల మృతి చెందారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు మైనింగ్ శాఖ మంత్రి డా.వివేక్ వెంకట స్వామి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మృతుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన మంత్రి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



ప్రజావీక్షణం దినపత్రిక

## సంగారెడ్డి లో గల బైపాస్ రోడ్డు బాలాజీ నగర్ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో ప్రమాదంగా మారిన విద్యుత్ స్తంభం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది.

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి 27 ప్రజా వీక్షణం :**



రోడ్డుకు అంచున ఉన్న ఈ స్తంభం ఒక వైపుకు వంగి ఉండటంతో ఎప్పుడు కూలిపోతుందోననే భయంతో ప్రజలు జీవిస్తున్నారు.ఇది ప్రధాన రహదారి కావడంతో రోజూ భారీగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. సమీపంలో నివాస గృహాలు ఉండటంతో పిల్లలు, వృద్ధులు సంచరించే సమయంలో ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. గాలులు వీచినప్పుడు స్తంభం కదులుతున్నట్లు కనిపిస్తోందని వారు పేర్కొన్నారు.తక్షణమే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి స్తంభాన్ని మరమ్మతు చేయాలని, అవసరమైతే కొత్త స్తంభం ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమైనది

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి,ఫిబ్రవరి 27 ప్రజా వీక్షణం :**



తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ సహకారముతో జాతీయ సేవా పథకం మరియు మేరా యువ భారత్, సంగారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వికసిద్భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ మరియు జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపినారు.యువతను దేశాభివృద్ధిలో భాగస్వామ్యం చేయడానికి, సామాజిక సమస్యల పైన యువతరంలో అవగాహనను పెంపొందించడానికి యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించడం... జరుగుతున్నదని, ఈ జిల్లా స్థాయి కార్యక్రమంలో ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు అయిన సందర్భంగా భారత ప్రజాస్వామ్యంపై దాని ప్రభావము అంశముపై యువత ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛ మానవ హక్కులు ఎంత ప్రధానమైనవో వాటిని ఎట్టి రూపంలో ఏ విధంగానూ హరించరాదో తమ అభిప్రాయాల రూపంలో వెల్లడించడం జరిగింది. ఈ కార్యక్రమము...మొట్టమొదటిసారి సంగారెడ్డి జిల్లాలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా సంతోషకరమని, ఈ జిల్లాస్థాయి వికసితు భారతి యూత్ పార్లమెంటులో విజేతలైన ఐదు మంది రాష్ట్రస్థాయి వికసితభారత్ యూత్ పార్లమెంటులో పాల్గొంటారని, అక్కడ విజేతలు అయినటువంటి వారు ఢిల్లీలో జరిగే జాతీయ వికసిద్భారత్ యూత్ పార్లమెంటులో పాల్గొంటారని తెలిపినారు.ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా నుండి 18 నుండి 25 సంవత్సరాల లోపు యువత 400కు పైగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, అందులో నుండి ఎంపికైన 62 మంది యువత ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపినారు. ఈ కార్యక్రమానికి జడ్జీలుగా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ అఖిలేష్ రెడ్డి, లా కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ శ్రీలత, యువజన అధికారి శశాంక్, కళాశాల ప్రొఫెసర్ పి.సుజాత వ్యవహరించినారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మై భారత్ సంగారెడ్డి అధికారి కిరణ్ కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ నిర్మల, డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయకుమార్, డాక్టర్ వాణి, డాక్టర్ జోష్నా, డాక్టర్ వల్లి సౌభాగ్యం, ఉమామహేశ్వరి, కళాశాల అధ్యాపక బృందము, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ అధికారి కామరాజ్, సంగారెడ్డి జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు, యువత మొదలగు వారందరూ పాల్గొన్నారు.




# మాలీలను ఎస్టీ జాబితాలో చేర్చాలని వినతి

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి 27 (ప్రజా వీక్షణం న్యూస్ )**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణం లోని ఎమ్మెల్సీ స్వగృహాశీలో మాలి లను ఎస్టి జాబితాలో చేర్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ని కలవడానికి అపాయింట్ కల్పించాలని కోరుతూ ఉమ్మడి ఆదిలాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ దండే విఠల్ కి తెలంగాణ రాష్ట్ర మాలి కులస్తులు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మాలి సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మాలి కులస్తులము గత 40.సంవత్సరాలుగా మాకు ఎస్టి హోదా కావాలని ఎన్నో పోరాటాలు చేస్తున్నాము అని తెలిపారు. ఆర్థికంగా సామాజికంగా విద్యా ఉద్యోగ పరంగా చాలా వెనుకబడి ఉన్నామని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నప్పుడు మాలీలకు ఆంధ్రా రాయలసీమ ప్రాంతంలో ఉన్నవారికి ఎస్టీ హోదా కల్పిస్తూ, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మాలిలకు బీసీ హోదా ఇవ్వడం వలన చాలా నష్టపోతున్నాము అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక మాలీలకు ఎస్టీ హోదా కల్పిస్తానని అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ చాలా సందర్భాలలో వాగ్దానం చేసినారు అని అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత రెండుసార్లు అసెంబ్లీ సాక్షిగా మాలీలకు ఎస్టీ హోదా కల్పించాలని తీర్మాణం చేసి కేంద్రానికి పంపించామని మాకు సమాచారం అందించారు. కానీ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వము మాలిలకు ఎస్టీ హోదా బిల్లును ఇప్పటి వరకు ఎలాంటి చర్యలకు ముందుకు రాలేదు అని అన్నారు. గతఎన్నికలలో బిజెపి తరఫున పోటీలో ఉన్న ఎంపీలు ఎమ్మెల్యేలు మాలీలకు ఎస్టీ హోదా కల్పిస్తామని మాకు వాగ్ధానాలు చేశారు. హామీలు ఇచ్చారు కాని గెలిచాక ఇప్పటి వరకు ఏ ఒక్క ఎమ్మెల్యే కానీ ఎంపీ కానీ మాలి కులస్తుల పట్ల ఏ ఒక్కరోజు మాట్లాడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమరి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసేందుకు అవకాశం కల్పించాలని మాలిలకు ఎస్టీ హోదా కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లేండుగురే శ్యాంరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదే వసంత్, ఉపాధ్యక్షులు నాందేవ్, మాలి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్లే శ్రీనివాస్, మాలి సంఘం జిల్లా అధ్యక్షుడు సెండే వాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి నీకోడే గంగారం, ఉపాధ్యక్షులు గోపాల్, అదే శ్రీనివాస్, వంకిడి మండల అధ్యక్షుడు బాపూరావు, కాగజ్ నగర్ మండల అధ్యక్షుడు విజయ్, మాలి సంఘం నాయకులు రామకృష్ణ, సురేశ్, యువజన సంఘం నాయకులు పాండు రంగ్, శ్రీనివాస్, మాలి కులస్తులు పూలే సేవ సమితి సభ్యులు తదితరులు ఉన్నారు.

# డ్రైవర్ల కంటి చూపు బాగుంటే రోడ్డు ప్రమాదాలను నివారించగలం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

- ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు

-నాలుగు వందల మంది డ్రైవర్లకు కంటి పరీక్షలు

-మూడు వందల మందికి కంటి అద్దాలు అందజేత

**హన్మకొండ ఫిబ్రవరి 27పి సి డబ్ల్యు న్యూస్**

డ్రైవర్ల కంటి చూపు బాగుంటే రోడ్డు ప్రమాదాలను తగ్గించగలమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరేవ్ ఆలైవ్ రెండవ విడతలో వరంగల్ ట్రాఫిక్ పోలీసుల అధ్వర్యంలో ములుగు రోడ్డులోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక రిజియన్ ఐ హస్పటల్, శరత్ ఐ హస్పటల్, కీర్తి హస్పటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొని కంటి పరీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరానికి సుమారు నాలుగు వందలకు పై ఆటో డ్రైవర్లు కంటి పరీక్షలు నిర్వహించు కోగా, మూడు వందలకుపై డ్రైవర్లకు కంటి అద్దాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వాహన దారుడు క్షేమంగా తమ గమ్య స్థానాలకు చేరుకోవాలనే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్య మంత్రి ఆరైవ్-ఆలైవ్ ప్రారంభించడం జరిగిందని రోడ్డు నివారణలో డ్రైవర్ల పాత్ర కీలకమని, ముఖ్యంగా వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, ముఖ్యంగా ప్రజలను తరలించే ప్యాసింజర్ వాహనాలకు చెందిన డ్రైవర్లు తమ కంటి చూపు పై మరింత శ్రద్ధ వహించాలని, పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు వాహనాల్లో ప్రయాణించే ప్రయాణికులను వారి గమ్యస్థాలను క్షేమంగా చేర వేయాల్సిన బాధ్యత డ్రైవర్ల పై వుందని, ముఖ్యంగా కంటి చూపుతో బాధపడే వారు వాహనం నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగే ఆస్కారం అధికమని, రోడ్డు ప్రమాదాల నివారణకై డ్రైవర్లు సైతం నిరతం కంటి పరీక్షలు నిర్వహించుకోవడం క్షేమ కరమని అదే విధంగా కంటి చూపు బాగుంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలను గుర్తించడం ద్వారా సురక్షితంగా డ్రైవింగ్ చేయగలమని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ఆటో డ్రైవర్లకు కంటి అద్దాలను అందజేసారు. ఈ కార్య క్రమములో సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, ట్రాఫిక్ అదనపు డిసిపి ప్రభాకర్ రావు, ఏసిపి లు సత్యనారయణ, నర్సింహ రావు, ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్లు సుజాత, సీతా రెడ్డి,వెంకన్న, మట్టెవాడ ఇన్స్ స్పెక్టర్ కరుణాకర్, డాక్టర్లు శ్రీదేవి, డా.దిలిప్, రంజన్ కుమార్ వారి సిబ్బంది పాల్గోన్నారు.





## సెయింట్ మేరీస్ హై స్కూల్‌లో నిర్వహించిన సైన్స్ ఫేయిర్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న


**బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించి అభినందించారు.**

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి,ఫిబ్రవరి 27 ప్రజా వీక్షణం :**

పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని సెయింట్ మేరీస్ హై స్కూల్లో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తులసి రెడ్డి ఆహ్వానంపై ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తో కలిసి బీఆర్ఎస్ నాయకులు, ఎండీర్, ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ హాజరై రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శించుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అనంతరం పృథ్వీరాజ్ ప్రతి ప్రదర్శన విభాగాన్ని సందర్శించి, విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను ఆసక్తిగా పరిశీలించారు. వారి ప్రతిభను అభినందిస్తూ ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ , సాయి తేజ రమణ, ధనరాజ్ గౌడ్ రాజు , షకీల్ మహేష్ పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు ఎంపిఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.



# మోడల్ రాకెట్ ట్రయల్ రన్ విజయవంతం




**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 27 (ప్రజా వీక్షణం న్యూస్)**

భద్రకాళి బండు వద్ద మోడల్ రాకెట్ ట్రయల్ రన్ శుక్రవారం విజయవంతంగా ప్రయోగించారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యం లో మోడల్ రాకెట్ లాంచింగ్ ట్రయల్ రన్ కోసం ఏర్పాట్లు చేయగా భద్రకాళి చెరువులోని ఐలాండ్ వద్ద నమూనా రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. మోడల్ రాకెట్ రూపకర్త శశాంక్ భూపతి ట్రయల్ రన్ ను విజయవంతంగా ప్రయోగించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎన్ఐటి ప్రొఫెసర్ అంజన్ కుమార్, ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా ఫౌండర్ సెక్రెటరీ డైరెక్టర్ ఎన్. రఘునందన్ కుమార్, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, ఈఈ బీమ్ రావు, సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, హనుమకొండ ఏసిపి నరసింహారావు, తదితరుల సమక్షంలో రాకెట్ లాంచింగ్ ట్రయల్ రన్ చేపట్టారు. జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా ఈ నెల 28 (శనివారం) సాయంత్రం ఐదున్నర గంటలకు మోడల్ రాకెట్ ను భద్రకాళి బండ్ నుండి ప్రయోగించనున్నారు. ఈ ప్రయోగంతో చారిత్రక వరంగల్ నగరం సరికొత్త అధ్యాయానికి నాంది పలకనుంది. అదేవిధంగా శనివారం హనుమకొండ కాళోజి కళాక్షేత్రంలో మధ్యాహ్నం 2:30 నుండి 4 గంటల వరకు నిర్వహించే సెమినార్ లో అంతరిక్ష ప్రయోగాలకు సంబంధించిన వివిధ అంశాలపై వక్తలు ప్రసంగించనున్నారు. ఇందుకు సంబంధించి సెమినార్ కు పరిమిత సంఖ్యలో అనుమతి కలదని అధికారులు తెలిపారు.

# అభివృద్ధి పనుల వేగవంతానికి చర్యలు చేపట్టాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

### ధర్మసాగర్ తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 27 (ప్రజా వీక్షణం న్యూస్)**



మండలంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను మరింత వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ తహసీల్దార్, ఎంపీడీవో కార్యాల యాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఆయా విభాగాలను గురించి కలెక్టర్ తహసిల్దార్ సదానందం ను అడిగి తెలుసుకున్నారు. పహాణీ పత్రాలు, కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీ తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి ఆయా విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ దశల్లో పురోగతిలో ఉన్న పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఈజీఎస్, పాఠశాలల్లో అభివృద్ధి పనులు, తదితర వివరాలను ఎంపీడీవో అనిల్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మండలంలో పురోగతిలో ఉన్న వివిధ అభివృద్ధి పనులను సంబంధిత శాఖల అధికారులు పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అభివృద్ధి పనులను పూర్తి చేయడంలో అలసత్వం వహించొద్దని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు, కార్యాలయ ఉద్యోగులు ఉన్నారు..



# పెద్దమారూర్ గ్రామంలో వంట షెడ్‌కు భూమి పూజ

**ప్రజా వీక్షణం న్యూస్ చిన్నంబావి ఫిబ్రవరి 27**

చిన్నంబావి మండలంలోని పెద్దమారూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్‌పి హెచ్ఎస్)కు మంజూరైన కిచెన్ షెడ్ నిర్మాణానికి శుభారంభంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో రూ. 3,40,000 నిధులు మంజూరవగా, ఆ నిధులతో నిర్మించనున్న కిచెన్ షెడ్‌కు గ్రామ సర్పంచ్ కేతపాగ జయమ్మ-లక్ష్మయ్య, ఉపసర్పంచ్ ఎం. నరేష్ యాదవ్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని శుభ్రతతో, సౌకర్యవంతంగా తయారు చేయడానికి కిచెన్ షెడ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. మంత్రి జూపల్లి కృష్ణారావుకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్ రత్నయ్య రాములు, మాజీ సింగిల్ విండో చైర్మన్ నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ కల్వకోలు ఉసేయ్య, మాజీ ఎంపీటీసీ చంద్రయ్య, బి సుగ్రీవుడు. దాసరి వెంకటస్వామి. పి కురుమయ్య వార్డు సభ్యులు భాగ్యలక్ష్మి, అరుణ, ఎ. పురేందర్, పసుల పురేందర్, లక్ష్మీదేవమ్మ, శారద, మల్టీపర్పస్ వర్కర్లు రామకృష్ణ, ప్రసాద్ ఎల్లయ్య, శ్రీనివాస్, రాజేశ్వరి, పద్మ, మేస్త్రి శివయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి దిశగా చేపడుతున్న పనుల్లో భాగంగా ఈ కిచెన్ షెడ్ నిర్మాణం విద్యార్థుల సంక్షేమానికి దోహదపడనుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఎంఈఓ వెంకటేశం సేవలు చిరస్మరణీయం..

## మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి..

**పెద్ద శంకరంపేట్ ,ఫిబ్రవరి 27, ప్రజా వీక్షణం:**

పెద్ద శంకరంపేట: మండల విద్యాభివృద్ధికి మూడు దశాబ్దాలకుపైగా కృషి చేసిన మండల విద్యాధికారి డి. వెంకటేశం సేవలు చిరస్మరణీయమని భూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్ద శంకరంపేటలోని బాయ్‌కాడికి పద్మయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఉద్యోగ విరమణ అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 38 సంవత్సరాల పాటు విద్యారంగంలో నిబద్ధతతో సేవలందించిన వెంకటేశంను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులతో పాటు ప్రతి ఒక్కరితో సౌమ్యంగా మెలిగి అందరినీ కలుపుకొని వెళ్లే వ్యక్తిగా ఆయన నిలిచారని భూపాల్ రెడ్డి ప్రశంసించారు. అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి, పెద్ద శంకరంపేట ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి, అల్లాదుర్గ ఎస్ఐ శంకర్ పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రభుత్వప్రైవేటు పాఠశాలల సిబ్బంది కార్యక్రమానికి హాజరై వెంకటేశంను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# పలువురుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ ప్రజా వీక్షణం దినపత్రిక**

కల్హేర్ మండలం మిర్కాన్ పెట్ గ్రామానికి చెందిన కుమ్మరి గుండన్న, మరియు మల్లేశం అల్లిఖాన్ పల్లి గ్రామానికి చెందిన మంద రాములు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, మాజీ సర్పంచ్ శ్యామ్, మాజీ ఉపసర్పంచ్ రాజు, నాయకులు నారాయణ, లక్ష్మయ్య, విట్టల్, కిష్టయ్య, భీమయ్య, కుదుస్ పటేల్, సాయిలు, అంజన్న, రాములు, పండరి తదితరులు ఉన్నారు.

# ఐ.ఎన్.టి.ఎస్. వో లో చైతన్య విద్యార్థుల ప్రభంజనం


**జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 27 ప్రజా వీక్షణం:**

2025-26 విద్యా సంవత్సరం డిసెంబర్ నెలలో నిర్వహించిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ పరీక్షలో జగిత్యాల చైతన్య హై స్కూల్ కృష్ణానగర్ బ్రాంచ్ మంచి ప్రతిభ కనబరచి బహుమతులు గెలుపొందారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో విద్యార్థులను ప్రిన్సిపల్ టి.సచిన్ అభినందించారు. 7వ తరగతి చదువుతున్న వి.వరుణ్ శివ గ్రాండ్ ప్రైజ్ లాప్టాప్ సాధించాడు. 5వ తరగతి చదువుతున్న ప్రదీప్త మొదటి బహుమతి, 8వ తరగతి ఎ. జాశ్విక, ద్వితీయ బహుమతి 3వ తరగతి చదువుతున్న బిడారి శ్రీహాన్ తృతీయ బహుమతి, 4వ తరగతి చదువుతున్న అద్విత్ బద్రి తృతీయ బహుమతి, 10వ తరగతి ఇషాన్ ప్రద్యుమ్న, 9వ తరగతి వైభవి, 4వ స్థానం అదేవిధంగా గోకుల్ శ్రీనివాస్ (6వ తరగతి), రిషికేష్ (7వ తరగతి) బి. దీక్షిత (8వ తరగతి) 5వ స్థానంలో బహుమతిని గెలుపొందారు.

# యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సెన్స్ కాలేజీలో డ్రైవ్

**హుజురాబాద్ ఫిబ్రవరి 27 ప్రజా వీక్షణం :**

ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ యూనివర్సిటీ కాలేజ్ ఆధ్వర్యంలో టాటా ఏఐఏ, గాయత్రీ అప్లికేషన్ సంయుక్తంగా విద్యార్థులకు రిక్రూట్మెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ, ఈ రిక్రూట్మెంట్లో సుమారు 60 మంది వరకు విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థులందరూ ఇటువంటి అవకాశాలను సద్వినియోగం పరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టాటా ఏఐఏ నుండి మేనేజర్లు పార్ట్నర్లు వేముల వినోద్ కుమార్, మేడిపల్లి శివకుమార్, వై శ్రీలత, ఇర్ఫాన్ పాషా, గాయత్రి కమ్యూనికేషన్ నుండి వెంకటేష్ జున్ను జోసెన్, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సెన్స్ కాలేజీ నుండి వైస్ ప్రిన్సిపల్ ఎస్ఎం రెహమాన్, ట్రైనింగ్ ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ ఎల్ జితేందర్, కాలేజ్ డెవలప్మెంట్ ఆఫీసర్ డాక్టర్ మంద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# స్వచ్ఛ రామగుండంగా తీర్చిదిద్దేశీదుకు పారిశుధ్య సిబ్బంది మరింత మెరుగ్గా పని చేయాలి.

## రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి

**గోదావరిఖని ఫిబ్రవరి 27 ప్రజా వీక్షణం**

స్వచ్ఛ రామగుండం గా తీర్చిదిద్దేందుకు పారిశుద్ధ సిబ్బంది మరింత మెరుగ్గా పనిచేయాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో పారిశుధ్య విభాగం సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సానిటేషన్ సిబ్బంది,వాహనాలు సక్రమంగా సద్వినియోగం చేసుకొని గృహస్థులు చెత్త బయట పడ వేయకముందే సేకరించాలని అన్నారు. రోజు విడిచి రోజు తప్పని సరిగా ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించాలని అన్నారు. మురుగు నీటి కాలువలను నిర్ణీత కాల వ్యవధి లో తప్పకుండా శుభ్రం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వి.రామన్, డి.ఇ. శాంతి స్వరూప్, సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం, సంపత్ ,సానిటరీ జవాన్లు పాల్గొన్నారు.




# ఫాల్గుణ మాసం ఏకాదశి ప్రత్యేక కుంకుమ పూజలు.

## అమ్మ వారికి ముడుపు సమర్పణ

**జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 27 ప్రజా వీక్షణం :**

జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం,శుక్రవారం ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన,లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేశారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం మరియు అమ్మ వారి ప్రసాదం తాంబూలం ప్రసాదం ఆలయ పూజారి ఆశీర్వచనములతో బహుకరించరు. తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు. శ్రీ జ్ఞానయజ్ఞం ట్రస్ట్ విజయవాడ, తిరు సాయి రచించిన నాలో మహాభారతం పుస్తకం ఉచిత పంపిణి చేశారు. ఈ కార్యక్రమము లో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, వడ్లగట్ట స్వాతి, సునీత, తార, హర్షిణి, గంగవ్వ. అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.





# సి.ఎం.పి.ఎఫ్ కమీషనర్ కు పదవి విరమణ శుభాకాంక్షలు

## తెలిపిన ఏఐటియుసి నాయకులు.

**ద్వారకా నగర్ ఫిబ్రవరి 27 ప్రజా వీక్షణం**

గోదావరిఖని కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సి.ఎం.పి.ఎఫ్) కమీషనర్ హరిపచౌరి ఈ నెల 28 న పదవి విరమణ చేస్తున్న సందర్భంగా గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆద్వర్యంలో శుక్రవారం గోదావరిఖని సి.ఎం.పి.ఎఫ్ ఆఫీస్ ఆవరణలో జరిగిన రిటైర్మెంట్ పంక్షన్ కార్యక్రమంలో కమిషనర్ దంపతులకు నాయకులు పూల బోకే అందించి శాలువా కప్పి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు కమీషనర్ హరిపచౌరి సింగరేణి కార్మికులకు చేసిన సేవలను కొనియాడుతూ వారి శేష జీవితం ఆనందంగా ఆరోగ్యం గా ఉండాలని ఆకాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శులు కందుకూరి రాజారత్నం, జూపాక రాంచందర్, అర్జీ టూ బ్రాంచి కార్యదర్శి జీగురు రవిందర్, నాయకులు అన్నారావు, గంగాధర్, ఎం.ఎ.గౌస్, ఎజ్జ రాజయ్య, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# కుకునూర్ పల్లి మండల కేంద్రంలో గజ్జి కుక్క స్వైర విహారం..

## భయాందోళనలో ప్రజలు

**కుకునూరుపల్లి, ఫిబ్రవరి 27,ప్రజా వీక్షణం :**



గజ్వేల్ నియోజకవర్గం కుకునూర్ పల్లి మండల కేంద్రంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ మితిమీరిపోతోంది. ముఖ్యంగా భయంకరమైన గజ్జి వ్యాధి సోకిన కుక్క వీధుల్లో స్వైర విహారం చేస్తుండటంతో స్థానిక ప్రజలు, పాదచారులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా, బస్టాండ్ ఆవరణ, అంతర్గత వీధుల్లో ఈ కుక్క సంచారం అధికమైంది. గజ్జి సోకిన కుక్క జనావాసాల్లోకి, కిరాణా షాపుల వద్దకు వస్తుండటంతో ఆ వ్యాధి ఇతర జంతువులకు, చిన్న పిల్లలకు సోకుతుందేమోనని స్థానికులు వణికిపోతున్నారు. ఈ కుక్క నొప్పితో నిరంతరం అరుస్తూ, చికాకుతో దారిపోయే వారిపైకి దాడికి వస్తున్నాయని బాటసారులు వాపోతున్నారు.

# రక్త క్యాన్సర్ కేసులకు అత్యాధునిక వైద్య సేవలతో చికిత్స

### -యశోద ఆసుపత్రి కన్సల్టెంట్ మెడికల్, హీమటో ఆంకాలజిస్ట్ వంశీ కృష్ణ రెడ్డి

**జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 27 ప్రజా వీక్షణం:**

రక్త క్యాన్సర్ కేసులకు నిపుణులైన వైద్య బృందాల ద్వారా అత్యాధునిక వైద్య సేవలతో చికిత్సను అందిస్తున్నట్లు హైదరాబాద్ లోని మలక్పేట్ యశోద ఆసుపత్రి కన్సల్టెంట్ మెడికల్, హీమటో ఆంకాలజిస్ట్ వంశీ కృష్ణ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం నిరుపేదలకు హైదరాబాద్ లోని మలక్పేట్ యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని మెడికల్, హీమటో ఆంకాలజిస్ట్ డాక్టర్ జి. వంశీ కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యంగా అత్యంత ప్రమాదకరమైన రక్త క్యాన్సర్ వలన కలిగే అనర్ధాలపై అవగాహన కల్పించి మాట్లాడారు. మనుషుల్లో తీవ్రమైన ప్లేట్లెట్ లోపంతో రక్త క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉంటాయన్నారు. దీనిని సకాలంలో గుర్తించి తక్షణమే చికిత్స అందించని పక్షంలో తీవ్రమైన రక్త స్రావాలు, సంక్రమణలు, అవయ వైకల్యం వంటి ప్రాణాంతక సమస్యలు ఏర్పడే అవకాశం ఉంటుంన్నారు. నివారణ కోసం ఆధునిక ఆంకాలజీ, హీమటాలజీ చికిత్సలతో, ప్రోటోకాల్ ఆధారిత కెమాథెరపీ ద్వారా జబ్బును నయం చేయవచ్చునన్నారు. ఇటీవల కాలంలో జగిత్యాలకు చెందిన యువరోగి అత్యంత ప్రమాదకరమైన రక్త క్యాన్సర్తో బాధపడుతూ మలక్పేట్ యశోద ఆసుపత్రి వైద్యులను ఆశ్రయించారన్నారు. వైద్యులు సమయానికి ఇండక్షన్, కన్సాలిడేషన్ కెమాథెరపీతో పాటు సమగ్ర సహాయక చికిత్సల ద్వారా రోగి ప్రాణాలు కాపాడి విజయం సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో మలక్పేట్ యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర, డిప్యూటీ జనరల్ మేనేజర్ లక్ష్మణ శ్రీకాంత్, సీనియర్ మేనేజర్ వాసుకిరణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.




# మెడికల్ కళాశాల సమస్యలు అడిగి తెలుసుకున్న - నిరంజన్ రెడ్డి

### .విద్యా సంస్థలను నిర్వీర్యం చేయడమే ప్రభుత్వ లక్ష్యమా....

**వనపర్తి ప్రజా వీక్షణం న్యూస్ ఫిబ్రవరి 27**

మెడికల్ కళాశాల ఆవరణలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మించడం అవివేకం.విద్యాశాఖ మంత్రి కి లేఖతో పాటు సమస్యను ఫోన్ ద్వారా వివరించిన మాజీ మంత్రి.సానుకూలంగా స్పందించిన దామోదర రాజనర్సింహ. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్థానిక మెడికల్ కళాశాలను సందర్శించి విద్యార్థుల ను కలసి కళాశాలలో నెలకొన్న సమస్యలను తెలుసుకొని మెడికల్ కళాశాల ఆవరణలో యంగ్ ఇండియా స్కూల్ కోసం 8ఎకరాల స్థలం కేటాయించడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కేంద్రములో అత్యంత ఉన్నత ప్రమాణాలతో మెడికల్ కళాశాల ఉండాలని భావి విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఉండాలని మెడికల్,పారా మెడికల్,హాస్టల్,రీసర్చ్ సెంటర్,వసతిని దృష్టిలో ఉంచుకొని 50ఎకరాలతో సువిశాలమైన మెడికల్ కళాశాల ఆవరణ ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో నర్సింగ్ కాలేజ్ పూర్తి అయి అందులో ప్రస్తుతం మెడికల్ కళాశాల కొనసాగిస్తున్నారని అదేవిధంగా మెడికల్ కళాశాల అన్ని హంగులతో రూపుదిద్దుకుంటుంది అని అన్నారు.ప్రభుత్వం అనాలోచిత చర్యలతో మెడికల్ కళాశాల ఆవరణలో యంగ్ ఇండియా స్కూల్ కోసం 8ఎకరాలు కేటాయించడం అనైతిక చర్య అని దుయ్యబట్టారు.రాబోవు రోజుల్లో మెడికల్ కళాశాలకు అనేక మౌలిక వసతుల కోసం స్థలం అవసరమని ప్రభుత్వం పునః పరిశీలించి యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం కోసం కేటాయించిన స్థలమును ఉపసంహరించుకోవాలని అన్నారు. ప్రభుత్వ స్థలాలు అనేకం ఉన్నాయని వాటిలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మించాలని మాకు ఎటువంటి అభ్యంతరం లేదని అన్నారు.సంప్రదింపులు,చర్చలు లేకుండా ఏకపక్షంగా కేటాయించడం పద్ధతి కాదని అన్నారు.మెడికల్ కాలేజీలు వెలువడే వ్యర్థాలు డిస్పోజల్ మేనేజ్మెంట్ ద్వారా దూరం చేయడం జరుగుతుందని అటువంటి ఆవరణలో స్కూల్ ఏర్పాటు చేయడం విద్యార్థుల ఆరోగ్యాలతో చెలగాటం అడట మేననని అన్నారు.వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కి నిరంజన్ రెడ్డి లేఖ.దామోదర రాజనర్సింహ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి




కి మెడికల్ కళాశాల ఆవరణలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మించడాన్ని వ్యతిరేకిస్తూ ఇక్కడి పరిస్థితులను వివరిస్తూ లేఖా వ్రాసి స్వయంగా ఫోన్ చేసి పునఃపరిశీలన చేయాలని విజ్ఞప్తి చేశారు.సానుకూలంగా స్పందించిన మంత్రి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ప్రభుత్వ స్థలాలు అందుబాటులో లేకుంటే నా సొంత స్థలం ఇవ్వడానికి సిద్ధమని,మెడికల్ కళాశాల ఆవరణలో ఎటువంటి ఇతర నిర్మాణాలకు పూనుకోవద్దని ఇది భవిష్యత్ తరాలకు,ప్రజాహితానికి ముప్పు వాటిల్లుతుందని నిరంజన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,గంధం.బాలపీర్,గంధం.పరంజ్యోతి, ధర్మా నాయక్,కౌన్సిలర్స్ మురళీ సాగర్, శ్రీకర్ గౌడ్,ప్రేమ్ నాథ్ రెడ్డి,హరిబాబు,బండారు.కృష్ణ,దేవర్ల.నరసింహ,రవి ప్రకాష్ రెడ్డి,బాబు నాయక్, డాక్టర్.డ్యానియల్,హేమంత్ ముదిరాజ్, వెంకట్ సాగర్,జోహెబ్ హుస్సేన్,చిట్యాల.రాము,మంద.రాము,బొబ్బిలి.ప్రేమ్ కుమార్,పెద్ద ముక్కల.రవి,ముద్దు సార్,తేజా రెడ్డి,మగ్రికుంట.శ్రీను,కురుమూర్తి. పాల్గొన్నారు.

# పసిపాప మృతికి కారణమైన దుండగులను కఠినంగా శిక్షించాలి

**ప్రజా వీక్షణం న్యూస్ కొల్లాపూర్ నియోజక వర్గం 27 ఫిబ్రవరి**

కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జేఏసీ ఆధ్వర్యంలో కుమ్మెర జాతరలో మరణించిన పసిపాప కుటుంబానికి అండగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది పసిపాప మృతికి కారణమైన 8 మంది నిందితులను కఠినంగా శిక్షించాల్సి ఉండగా అందులో కేవలం నలుగురిని మాత్రమే అరెస్టు మిగతా నలుగురు పరారీలో ఉన్నారని వారిని పట్టుకోవడంలో ప్రభుత్వం పోలీస్ యంత్రాంగం విఫలమైందని అన్నారు.బాధిత కుటుంబానికి న్యాయం జరగాలంటే నిందితులకు కఠినమైన శిక్షలు పడాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని మరియు నిందితులపై మర్డర్ కేస్ పెట్టాలని వారు డిమాండ్ చేశారు నిందితులకు శిక్ష పడేంత వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జగ్జీవన్ రావు వ్యవస్థాపక కమిటీ అధ్యక్షుడు బోరెల్లి సంగమయ్య. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు పుట్టపాక రాము ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు మంద నరసింహ. బీసీ నాయకుడు చందన్ గౌడ్ మేకల రాముడు. కలమంద శేఖర్. బీఎస్పీ నాయకుడు బి. దాస్ దళిత దండు నాయకులు మల్లెల వెంకటస్వామి. కోళ్ల బాలస్వామి చాకలి రవి. కృష్ణయ్య గౌడ్. బంకల మూర్తి.కేశపాక మహేష్ ఎమ్మార్పీఎస్ నాయకుడు శీలం కురుమయ్య. శీలం వెంకటేష్. పసుపుల కురుమయ్య పగిడాల బాలకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కౌన్సిలర్ లక్ష్మిని సన్మానించిన మాజీ మంత్రి

**జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 27 ప్రజా వీక్షణం:**

జగిత్యాల పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు అరవ లక్ష్మి రాజు కౌన్సిలర్ గా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం వారికి మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి శాలువా కప్పి సన్మానించారు.కౌన్సిలర్ గా ఐదేళ్ళు ప్రజా సంక్షేమం, వార్డ్ అభివృద్ధికి పాటుపడాలని జీవన్ రెడ్డి కౌన్సిలర్ అరవ లక్ష్మి ఏ సి ఎస్ రాజుకు సూచించారు.కార్యక్రమంలో ఎలగందుల చంద్ర శేఖర్, మోతే వార్డు మెంబర్ భగవంతు, మాజీ ఎంపీపీ రమేష్ బాబు, ఒడ్డడ మాజీ సర్పంచ్ అంజన్న తదితరులు పాల్గొన్నారు



# స్వచ్ఛ రామగుండంగా తీర్చిదిద్దేశీదుకు పారిశుధ్య సిబ్బంది మరింత మెరుగ్గా పని చేయాలి.

### రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి

**గోదావరిఖని ఫిబ్రవరి 27 ప్రజా వీక్షణం**

స్వచ్ఛ రామగుండం గా తీర్చిదిద్దేందుకు పారిశుద్ధ సిబ్బంది మరింత మెరుగ్గా పనిచేయాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు.శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో పారిశుధ్య విభాగం సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సానిటేషన్ సిబ్బంది,వాహనాలు సక్రమంగా సద్వినియోగం చేసుకొని గృహస్థులు చెత్త బయట పడ వేయకముందే సేకరించాలని అన్నారు.రోజు విడిచి రోజు తప్పని సరిగా ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించాలని అన్నారు. మురుగు నీటి కాలువలను నిర్ణీత కాల వ్యవధి లో తప్పకుండా శుభ్రం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వి.రామన్, డి.ఇ. శాంతి స్వరూప్, సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం, సంపత్ ,సానిటరీ జవాన్లు పాల్గొన్నారు.



# కల్వకుర్తిలో 'అలైవ్ అరైవ్ స్పెషల్': డ్రైవర్ల కళ్ళకు ఉచిత చికిత్స..

### ప్రమాదాలు పూర్తిగా పోగొట్టాలి

**నాగర్ కర్నూలు జిల్లా స్టాపర్ ఫిబ్రవరి 27 ప్రజా వీక్షణం**

నాగర్కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణ పోలీస్ స్టేషన్లో 'అలైవ్ అరైవ్' కార్యక్రమంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఘనంగా జరిగింది. జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి. పటేల్ ఆదేశాల మేరకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ట్రక్, ఆటో డ్రైవర్లకు ప్రత్యేక కంటి పరీక్షలు నిర్వహించారు.అధిక సంఖ్యలో డ్రైవర్లు రాక్స్టార్లలా హోరెత్తిస్తూ పాల్గొన్నారు. డీఎస్పీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, "డ్రైవర్లలో దూరదృష్టి, అస్పష్ట దృష్టి, కలర్ బ్లైండ్నెస్ వంటి కంటి సమస్యలు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం. వీటిని అరికట్టి, రోడ్ల భద్రతను పెంచడమే లక్ష్యం" అని తెలిపారు. పరీక్షలతో సహా అవసర సూచనలు ఇచ్చి అందరినీ విడిచారు.వెల్దండ సీఐ స్పష్టంగా హెచ్చరించారు: "డ్రంకెన్ డ్రైవింగ్ అంటే డెడ్లీ డేంజర్! మద్యం తాగి వాహనం నడిపితే ప్రాణాలు కోల్పోతే అది అతి నేరం. ఎవరూ రిస్క్ తీసుకోకండి."రోడ్డు ప్రమాదాలను తగ్గించి, డ్రైవర్ల భవిష్యత్తును కాపాడే ఈ చొరవ ప్రశంసనీయం. జిల్లా వ్యాప్తంగా మరిన్ని కార్యక్రమాలకు సిద్ధంగా ఉన్నామని పోలీస్ అధికారులు ప్రకటించారు. కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి, వెల్దండ ఎస్ఎస్ఐ కురుమూర్తి, చారగొండ ఎస్ఐ వీరబాబుతో సహా వివిధ మండలాల సీఐలు, ఎస్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






# గుత్ప గ్రామ పంచాయతీ నూతన కార్యదర్శిగా రామ గౌడ్ బాధ్యతల స్వీకారం

**ఆలూర్ ఫిబ్రవరి 27ప్రజా వీక్షణం**

ఆలూర్ మండలం గుత్ప గ్రామ పంచాయతీకి బదిలీపై వచ్చిన రామ గౌడ్ నూతన పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు రామ గౌడ్ను, హౌసింగ్ ఏఈ ప్రశాంత్ ను శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా రామ గౌడ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల సహకారంతో పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు శశి కుమార్,కాంగ్రెస్ నాయకులు సతీష్, నవీన్, నరేష్, సురేష్, అన్వేష్, గంగాధర్, రాజేష్ గౌడ్ లు పాల్గొన్నారు



# తెలంగాణ మోడల్ స్కూల్ ను సందర్శించిన ఎంపీడీవో

**కాల్వ శ్రీరాంపూర్, ఫిబ్రవరి 27, ప్రజా వీక్షణం :**

కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామంలో ఉన్నటువంటి తెలంగాణ మోడల్ పాఠశాలను, కలశాలను మండల అభివృద్ధి అధికారి కలికోట రామ్మోహన్ చారి సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా భాగంగా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం, హాస్టల్ సౌకర్యాలు విద్యార్థులకు అందిస్తున్న భోజనం, నాణ్యత, పరిశుభ్రత వసతి గదులు త్రాగునీరు వంటి అంశాలను పరిశీలించి ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తమ ఫలితాలు సాధించాలని శ్రీరాంపూర్ మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనుముల పోచయ్య పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అవయవ దానం చేసిన మానవతావాది నర్సయ్య

**జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 27, ప్రజా వీక్షణం:**



తాను మరణించిన తన అవయవాలు మరొకరికి దానం చేసి మరో ఇద్దరి కుటుంబాల్లో చిరస్తాయిగా నిలిచిపోయేలా చేసిన చొప్పదండి నర్సయ్య గొప్ప మానవతావాది అని స్వర్ణకార సంఘం సభ్యులు పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రనికి చెందిన స్వర్ణకారుడైన చొప్పదండి నరసయ్య ప్రమాధానికి గురై మరణిశీచాడు.
అయితే ఆయన కుటుంబ సభ్యులు మృతి చెందిన నర్సయ్యవి లివర్, ఊపిరి తిత్తులు ఇద్దరికి దానం చేశారని స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు మూగల మారుతీ తెలిపారు.
మరో ఇద్దరికి జీవన దానం (అవయవాలు) చేసిన నర్సయ్య కుటుంబ సభ్యుల ఔదార్యం హృదయాలను కదిలించే సంఘటన శుక్రవారం రాయికల్ లో చోటుచేసుకుంది.
నర్సయ్య మృతి పట్ల మారుతీతో పాటు సభ్యులు సంతాపం తెలియజేస్తూనే మృతుడి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# బామ్లు నాయక్ తండ గ్రామంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పై అవగాహన కార్యక్రమం

**గోదావరిఖని ఫిబ్రవరి 27 ప్రజా వీక్షణం**

బామ్లు నాయక్ తండ గ్రామ పరిధిలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని మన గ్రామ సర్పంచ్ బాధవత్ అఖిల అంజి నాయక్ అధ్యక్షున ఈ కారక్రమం నిర్వహించారు పాలకవర్గ సభ్యులు బదావత్ యమున మరియు ఇస్లవత్ రాజేష్ మరియు వ్యవసాయ అధికారి శశిధర్ సార్ గారు గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్ సార్ గారు మరియు భామ్లా నాయక్ తండా రైతులు యువకులు మరియు తండా ప్రజలు ఈ కార్యక్రమాన్ని విచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. రైతు సోదరులు హాజరై వాళ్లకు వున్న సమస్యలను -వ్యవసాయ విస్తరణ అధికారి పాలకుర్తి కి విన్నవించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉదేశించి లిబదావత్ అంజి నాయక్ మన గ్రామ రైతులకు మన పంట పొలాలలో సేంద్రీయ ఎరువులు వాడుకొని ఆర్గానిక్ పంటలను పండించాలని తెలిపారు.....జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ కార్యక్రమంలో భాగంగా రైతులకి ప్రకృతి వ్యవసాయం పట్ల వ్యవసాయ విస్తరణ అధికారి బి శశిధర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చర్చించిన అంశాలు: బీజామృతం తయారీ, జీవామృతం కాషాయాల తయారీ, సస్యరక్షణకై వేప నూనె వాడకం, అంతర పంటలు, రక్షక పంటలు, పచ్చిరొట్ట ఎరువులు, జీవన ఎరువులు, జీవ శిలీంద్ర నాశనులు, దేశవాళీ జాతులైన గిర్, ఒంగోలు, సహివాల్, ఆవుల పెంపకం వివరించారు.



# 125 రోజుల పని అంటూ గొప్పలు కాదు 3 లక్షల కోట్లు బడ్జెట్ కేటాయించాలి.





## ఉపాధి హామీకి ఏమాత్రం సరిపోని 95 వేల కోట్లు బడ్జెట్

## పెరిగిన ధరలకు అనుకూలంగా రోజు కూలి 800 ఇవ్వాలి.


## శికూలీల పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం విడనాడాలి.

**సదాశివపేట టౌన్ ప్రజా వీక్షణం 27-2-26 శుక్రవారం**

వ్యవసాయ కార్మిక సంఘం సదాశివపేట మండల కమిటీ ఆధ్వర్యంలో వెల్టూర్ గ్రామాలలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది.
ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా వ్యవహరిస్తుందని,125 రోజుల పనులు కల్పిస్తామని మూడు లక్షల కోట్లు బడ్జెట్ కేటాయించాల్సింది పోయి 95 వేల కోట్లు మాత్రమే కేటాయించిందని ఈ బడ్జెట్ తో ఉపాధి హామీ ఎలా కొనసాగుతుందని ప్రశ్నించారు.నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం రెండు ఫోటోలు విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎండలు ముదురుతున్నందున పని ప్రదేశంలో టెంట్లు, మెడికల్ కిట్లు, మంచినీళ్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఉంచాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి కూలీల కంటే అంబానీ ఆదానిలే ముఖ్యమని కూలీల నోటికాడి ముద్దను లాగేసి కార్పొ రెట్ల కొమ్ము కాస్తున్నాడని అన్నారు. ఉపాధి హామీ నిర్వీర్యం చేసే కుట్రను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని, పాత పద్ధతిలోనే కొనసాగించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలి 800 రూపాయలు ఇవ్వాలని, సంవత్సరంలో 200 పని దినాలను కల్పించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు ఆనంద్, శివన్న, దుర్గయ్య, నరసింహులు, మల్లేశం, అనిల్, ప్రశాంత్, సావిత్రి, దేవరాజు, లక్ష్మయ్య, సరిత, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు పథకం.. ఉచితంగా రూ.11,000.

**రాయికోడ్ మండలం, ప్రతినిధి, ఫిబ్రవరి 27 ప్రజా వీక్షణం:**




గర్భిణీ స్త్రీల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి మాతృ వందన యోజన (పి ఎం ఎం వి వై) పథకం ద్వారా మొత్తం రూ.11,000 వరకు ఆర్థిక సహాయం లభిస్తుంది. మొదటి కాన్పుకు రూ.5,000 మూడు విడతల్లో జమ అవుతుంది. గర్భధారణ రిజిస్ట్రేషన్ తర్వాత రూ.1,000, ఆరవ నెల తర్వాత రూ.2,000, శిశువు తొలి టీకా అనంతరం రూ.2,000. అలాగే రెండో కాన్పుకు అదనంగా రూ.6,000 అందిస్తారు. దరఖాస్తు కోసం అంగన్‌వాడీ కేంద్రంలో ఫారం నింపి ఆధార్, బ్యాంక్ ఖాతా వివరాలు, గర్భధారణ రిపోర్ట్ సమర్పించాలి. లేకపోతే అధికారిక వెబ్‌సైట్ ద్వారా అప్లై చేయవచ్చు.

# ఇకపై గ్రేడ్ ఆధారిత డ్రైవింగ్ లైసెన్స్.!

**రాయికోడ్ మండలం, ప్రతినిధి, ఫిబ్రవరి 27 ప్రజా వీక్షణం:**

బాధ్యతాయుత డ్రైవింగ్ ను ప్రోత్సహించడానికి, రోడ్డు ప్రమాదాలను నివారించడానికి గ్రేడ్ ఆధారిత డ్రైవింగ్ లైసెన్స్ వ్యవస్థను ప్రవేశపెట్టడానికి కేంద్రం సిద్ధమవుతున్నది. నిర్దేశిత ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనకు లైసెన్స్ ను, రద్దు చేయడమూ ఈ విధానంలో భాగం. డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ వాడటం, అధిక వేగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవింగ్, సిగ్నళ్లను పట్టించుకోకపోవడం తదితర కారణాల వల్ల ఏటా దేశంలో లక్షల మంది మరణిస్తున్నారని కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. చాలా మందికి చట్టమంటే భయం, గౌరవం లేకుండా పోయిందని, అందుకే తాము గ్రేడ్ ల వారి డ్రైవింగ్ లైసెన్స్ ల, విధానాన్ని ప్రవేశపెడతామని ఆయన చెప్పారు.




# రోడ్డు ప్రమాదల నివారణలో డ్రైవర్ల పాత్ర కీలకం:

## గోదావరిఖని వన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి

**గోదావరిఖని ఫిబ్రవరి 27 ప్రజా వీక్షణం**

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా చేపట్టిన అరైవ్ అలైవ్ 2వ విడత అవగాహన కార్యక్రమంలో భాగం గా గోదావరిఖని లారీ అసోసియేషన్ లారీ డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో సుమారు 100 మంది లారీ డ్రైవర్లు పాల్గొని కంటి పరీక్షలు చేయించు కున్నారు. డ్రైవర్లకు చూపు సమస్యలు ఉన్నాయా లేదా అనే అంశంపై వైద్యులు సమగ్ర పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సూచనలు అందించారు. కంటి చూపు సరిగా లేకపోతే రోడ్డు ప్రమాదాలకు దారితీసే అవకాశముందని కావున డ్రైవర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ ఇంద్రసేన రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఇంద్రసేన రెడ్డి మాట్లాడుతూ.... డ్రైవర్లు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా కంటి పరీక్షలను నిరంతరం చేయించుకోవాలని సూచించారు. లారీ డ్రైవర్లకు కంటి చూపు పై అవగాహనా సూచనలు చేశారు. ప్రతి 6 నెలలకు ఒకసారి కంటి పరీక్ష చేయించుకోవాలి. మసక చూపు, డబుల్ విజన్, తలనొప్పి ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.. రాత్రి డ్రైవింగ్ సమయంలో హై బీమ్ లైట్లను నేరుగా చూడకూడదు.. డాక్టర్ సూచించిన పవర్ గ్లాసెస్ మాత్రమే ఉపయోగించాలి. పాత, స్క్రాచ్ అయిన కళ్లజోడు వెంటనే మార్చాలి. ప్రతి 23 గంటలకు డ్రైవింగ్ నుంచి 10 నిమిషాల విరామం తీసుకోవాలి.కళ్లలో పొడిబారడం ఉంటే అవసరమైతే ఐ డ్రాప్స్ వాడాలి విటమిన్-ూా ఉన్న ఆహారం (క్యారెట్, ఆకుకూరలు, గుడ్లు) తీసుకోవాలి.. షుగర్, బీపీ ఉన్నవారు కంటి పరీక్షలు మరింత క్రమం తప్పకుండా చేయించుకోవాలి. పొగ త్రాగడం, మద్యం అలవాట్లు తగ్గించాలి ఇవి కంటి ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి.ఈ కార్యక్రమం లోఎస్ ఐ రమేష్ కంటి డాక్టర్ , లారీ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పోలీసు సిబ్బంది , వైద్య సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల పెండింగ్ బిల్లులను క్లియర్ చేయడానికి రూ.745 కోట్లు విడుదల

**హైదరాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 27,ప్రజా వీక్షణం:**



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల క్లియర్ పెండింగ్ బిల్లుల కోసం రూ.745 కోట్లు విడుదల చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శుక్రవారం ఆదేశించారు. ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన హామీలో భాగంగా, గత జూన్ నుండి ప్రతి నెలా రూ.700 కోట్ల పెండింగ్ బిల్లులు మంజూరు చేయబడ్డాయి. ఆర్థిక శాఖ అధికారులు గ్రామ పంచాయతీలకు రూ.389 కోట్లు కూడా విడుదల చేశారు.

# జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడుగా కరణం సందీప్.

**సదాశివపేట టౌన్ ప్రజా వీక్షణం 27-2-26 శుక్రవారం**

సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడుగా సదశివపేట మండలం తంగేడుపల్లి గ్రామానికి చెందిన కరణం సందీప్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ,అనంతరం కరణం సందీప్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నాపై నమ్మకంతో ఇట్టి పదవిని అప్పజెసిన ముందుగా రాష్ట్ర ప్రభుత్వనికి,టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి,టిజి ఐ ఐ సి చెర్మెన్ నిర్మల జగ్గారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండీ ప్రజలకు సేవాలందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# వికారాబాద్ జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్. కమిటీ కన్వీనర్ కె లాలయ్య

## జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం వివక్ష, నిర్లక్ష్యం విడనాడాలి

## సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## -టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రజా వీక్షణం న్యూస్**

వికారాబాద్ జిల్లాలో ఫెడరేషన్ అడ్ హక్ కమిటీ ఏర్పాటులివికారాబాద్, ఫిబ్రవరి
జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న వివక్ష,నిర్లక్ష్యపు వైఖరిని విడనాడాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టిడబ్ల్యుజేఎఫ్వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాల్సిన పాత్రికేయులు తమ సమస్యలపై రోడ్లపైకొచ్చి ఆందోళన చేయాల్సిన దుస్థితి నెలకొందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల గడుస్తున్నా ఇప్పటివరకు జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉండిపోయిందని ధ్వజమెత్తారు. అక్రెడిటేషన్ కార్డుల్లో కోత లేకుండా 252 జీవోను సమూలంగా సవరించి,అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త అక్రెడిటేషన్లు ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం జర్నలిస్టుల కోసం ప్రకటించిన మ్యానిఫెస్టో అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టుల పట్ల గతంలో ఎన్నడూ లేని వివక్ష కొనసాగుతుందని, అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను గందరగోళం చేసి జర్నలిస్టులను ఆందోళన వైపుకు నెట్టారని అన్నారు. ప్రభుత్వ వివక్ష, నిర్లక్ష్య వైఖరి ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ప్రభుత్వానికి వ్యతిరేంగా పోరాటం ఉధృతం చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటి కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, రాష్ట్ర కన్వీనింగ్ కమిటి మెంబర్ మిద్దెల సత్యనారాయణ, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవికుమార్, వికారాబాద్ జిల్లా నాయకులు లాలయ్య,కృష్ణ,ఆంజనేయులు,నర్సింహులు, సత్యనారాయణ, రాజు,మాణిక్యం, అరుణ్,రామకృష్ణ,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.జిల్లా అడ్ హక్ కమిటీ ఏర్పాటు టీడబ్ల్యూజేఎఫ్ వికారాబాద్ జిల్లా అడ్ హాక్ కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా కన్వీనర్ గా కే.లాలయ్య, కో-కన్వీనర్లుగా ఎం.కృష్ణ, వై.ఆంజనేయులు, బి.నర్సింలు, సత్యనారాయణ,రాజు తదితరులు కమిటీలో ఉన్నారు.




# ప్రభుత్వ వసతిగృహ పదవతరగతి విద్యార్థులకు విజయవంతంగా జరిగిన ప్రేరణ తరగతులు

**ప్రజా వీక్షణం న్యూస్ వనపర్తి ఫిబ్రవరి 27**

: వనపర్తి జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ ప్రభుత్వ వసతి గృహాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు వార్షిక పరీక్షలలో విజయం సాధించాలంటే ఈ తక్కువ సమయంలో ఎలా చదవాలో మెలకువలు సంబందిత సబ్జెక్టు నిపుణులైన ఉపాధ్యాయులు విద్యార్థులందరికి అర్థం అయ్యే సులభ శైలిలో క్లుప్తంగా వివరించి చెప్పారు.పద వతరగతి పరీక్షలు రాసే విద్యార్థులందరు ఇక్కడ ఉపాధ్యాయులు చెప్పే అన్ని విషయాలు ఆకలింపు చేసుకుని కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి వార్షిక పరీక్షలలో నూటికి నూరు శాతం మంచి ర్యాంకు తో విజయం సాధించి మన అధికారులకు,మన జిల్లాకు మంచి పేరు తేవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి రాంజీ రావు,సహాయ ఎస్సీ అభివృద్ధి అధికారిని శ్రీమతి శ్వేత,కొప్పునూర్ వసతి గృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి ఆకాంక్షిచారు. చదుకుంటేనే మన భవిష్యత్తులో అన్నిరంగాలలో బాగుపడతామని సూచించారు.మొదట జిల్లా జాయింట్ కలెక్టర్ యాదయ్య. జ్యోతి ప్రజ్వలాన చేసి కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మూడు డిపార్ట్మెంట్ వసతి గృహ సంక్షేమ అధికారులు,విద్యార్థులు,వర్కర్స్,ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి రాంజీరావు,సహాయ అభివృద్ధి అధికారిని శ్రీమతి శ్వేత,కొప్పునూర్ ఎస్సీ వసతి గృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి,జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఎండీ ముజాహిద్ ఖాన్,ఎస్సీ వసతి గృహ సంక్షేమ అధికారులు సత్యనారాయణ యాదవ్,లక్ష్మి నారాయణ,కిరణ్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుబంధు ఇక లేనట్లే.!

**రాయికోడ్ మండలం, ప్రతినిధి, ఫిబ్రవరి 27 ప్రజా వీక్షణం:**

క్యాబినెట్ మీటింగ్‌లో ప్రస్తావనకు రాని రైతుబంధు. డిసెంబర్‌లో ఇవ్వాల్సిన రైతుబంధు ఫిబ్రవరి 4న మున్సిపల్ ఎన్నికల తర్వాత రైతుబంధు ఇస్తామని తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి. ఫిబ్రవరి 5న నాట్లు పూర్తి అయ్యేలోపు వేస్తామన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఎన్నికలు అయిపోయి, పొలాల్లో నాట్లు వేయడం కూడా పూర్తి అయినా, క్యాబినెట్ మీటింగ్‌లో ప్రస్తావనకు రాని రైతుబంధు.



# మైనార్టీ పాఠశాల తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలతోనే తనిఖీ??

**ఆలూర్ ఫిబ్రవరి 27 ప్రజా వీక్షణం**

ఆలూర్ మండల కేంద్రంలోని మైనార్టీ పాఠశాలలో కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలతో స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓ గంగాధర్, ఎంఈఓ నరేందర్ లో కలిసి పాఠశాల పరిసరాలు, తరగతి గదులును తనిఖీ చేసారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని, వంటశాలను పరిశీలించి ఆహార నాణ్యత, పరిశుభ్రతపై అధికారులతో చర్చించారు. భోజనం రుచి, నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారికి అందిస్తున్న సదుపాయాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సక్రమంగా వినియోగించుకుని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నారు. పాఠశాలలో పరిశుభ్రత, పోషకాహారం, హాజరు శాతం పెంపుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు.తరువాత ఎంపీడీఓ గంగాధర్ మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్యం మరియు విద్యాభివృద్ధి కోసం అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు మండల స్థాయిలో చర్యలు తీసుకుంటామని తెలిపారు.తహసీల్దార్ రమేష్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పారదర్శకంగా, సమర్థవంతంగా అమలయ్యేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని అన్నారు.ఎంఈఓ నరేందర్ మాట్లాడుతూ, విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని, బోధనలో నాణ్యత పెంపు మరియు శాతం వృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ నరేష్, ఎంపీడీఓ గంగాధర్, తహసీల్దార్ రమేష్, ఎంఈఓ నరేందర్ ఆలూర్ సర్పంచ్ ముక్కెర విజయ్,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాలుగోన్నారు.





# ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణం పనులకు భూమి పూజ

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండలం కిసాన్ నగర్ ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణం పనులకు శుక్రవారం స్థానిక సర్పంచ్ రామరాజు గౌడ్ భూమి పూజ చేశారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి సహకారంతో రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేష్ రెడ్డి మంజూరు చేసిన నాలుగు లక్షల రూపాయలతో ప్రహరీ గోడ నిర్మాణం పనులు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, ఉప సర్పంచ్ స్వామి, మైనారిటీ తంజీం కమిటీ అధ్యక్షుడు మస్రత్, సభ్యులు హమీద్, ముజీబ్, నియాజ్ హుస్సేన్,మోహిద్, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు శరత్, టిఆర్ఎస్ నాయకులు షేక్ రహీముద్దీన్, షేక్ బాబా, యూసుఫ్, షాదుల్లా, మూతిరామ్, చంద్రముని తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనార్టీ సోదరులు మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, సర్పంచ్ రామరాజు గౌడ్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.




# ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణం పనులకు భూమి పూజ

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండలం కిసాన్ నగర్ ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణం పనులకు శుక్రవారం స్థానిక సర్పంచ్ రామరాజు గౌడ్ భూమి పూజ చేశారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి సహకారంతో రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేష్ రెడ్డి మంజూరు చేసిన నాలుగు లక్షల రూపాయలతో ప్రహరీ గోడ నిర్మాణం పనులు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, ఉప సర్పంచ్ స్వామి, మైనారిటీ తంజీం కమిటీ అధ్యక్షుడు మస్రత్, సభ్యులు హమీద్, ముజీబ్, నియాజ్ హుస్సేన్,మోహిద్, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు శరత్, టిఆర్ఎస్ నాయకులు షేక్ రహీముద్దీన్, షేక్ బాబా, యూసుఫ్, షాదుల్లా, మూతిరామ్, చంద్రముని తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనార్టీ సోదరులు మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, సర్పంచ్ రామరాజు గౌడ్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.




# ముత్తంగిలో రంజాన్ తోఫాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా నిరుపేదలకు బట్టలు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు ముత్తంగి డివిజన్ పరిధిలోని రామరాజునగర్ లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అబేద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రంజాన్ ప్రతి ఏటా సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల అభినందించారు పటాన్చెరు మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్ మాజీ సర్పంచ్ ఉపేందర్ మెరాజ్ ఖాన్ రామకృష్ణ రవి తదితరులు పాల్గొన్నారు




# జిల్లాలోని చెరువులు పరిరక్షించాలి

## : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో ఫిబ్రవరి 27.

జిల్లాలోని చెరువులు పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో లేక్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, చెరువులను పరిరక్షించాలని చెప్పారు. చెరువు గట్లను బలంగా తీర్చిదిద్ది, వర్షాకాలం ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. ఎక్కడైనా చెరువు భూములు అన్యాక్రాంతం అయినట్లు గుర్తిస్తే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. చెరువు సరిహద్దు భూములను శాస్త్రీయం గుర్తించాలని స్పష్టం చేశారు. అవసరమైన చోట రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులు సంయుక్తంగా సర్వేలు చేపట్టాలని సూచించారు. చెరువు గట్లపై మొక్కలు పెంచుతూ, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, నీటిపారుదల శాఖ ఈఈ అనిల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రంలో శుక్రవారం కలెక్టర్ గరిమ అగ్రవాల్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, కనీస వసతుల కల్పనను పరిశీలించి, అధికారులతో మాట్లాడారు. పరిశీలనలో తహసీల్దార్ జయంత్ కుమార్, అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.



# మార్చి 13న పటాన్చెరులో ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో భారీ ఇఫ్తార్ విందు

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకుని వచ్చే నెల మార్చి 13వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నియోజకవర్గ స్థాయి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని ముస్లిం మత పెద్దలు ప్రజా ప్రతినిధులతో కలిసి ఇఫ్తార్ విందు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించి ఇఫ్తార్ విందు ఆహ్వాన పత్రికను విడుదల చేశారు ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ మతపెద్దల సూచనలకు అనుగుణంగా మార్చి 13వ తేదీన ఇఫ్తార్ విందు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సోదర సోదరీమణులందరూ భారీ సంఖ్యలో విందుకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు గత 27వ సంవత్సరాలుగా రంజాన్ పురస్కరించుకొని ఇఫ్తార్ ముస్లిం మత పెద్దలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న కౌన్సిలర్ నిషిద ఆదిత్య ఖండేష్కర్

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న నిషిద ఖండేష్కర్ గత మున్సిపల్ ఎన్నికల సమయంలో తిర్పెల్లి వార్డ్ నెంబర్.3 లో ఆమెను ప్రజలు భారీ మెజారిటీ తో గెల్పిచుకున్నారు.ఇచ్చిన హామీలను ఆమె సక్రమంగా అమలు చేస్తున్నారు.ఇందులో భాగంగా శుక్రవారం రోజు జీడీసీ కాలనీలో ప్రధాన సమస్య నీటి కొరత,వచ్చే వేసవి కాలంలో ప్రజలకి త్రాగు నీటికి ఎటువంటి ఇబ్బందులు ఎదురవకుండా తన సొంత నిధులతో బోర్ వేయించారు.డీజీసీ కమిటీ హాల్ కి 51000 (యాభై ఒక్కవేల రూపాయలు) తన సొంత నిధులు అందించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ హాజరైయ్యారు.బోరు వాహనానికి ప్రత్యేక పూజ చేసి పని ప్రారంభించారు.ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న నిషిద ఆదిత్య ఖండేష్కర్ కి జీడీసీ కాలనీ వాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ వారిని అభినందించారు.

# ఉపాధ్యాయులకు జీతాలు ఎక్కువ అనడం సరికాదు టీ యూ టీ ఎఫ్

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు జీతాలు ఎక్కువగా ఉన్నాయని తెలంగాణ విద్యా కమిషన్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో పేర్కొనడం సరికాదని ఆక్షేపణీయమని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయూటీఎఫ్ ) రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుమ్మ లచ్చిరామ్ రఘునందన్ రెడ్డి లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఇది ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తుందని కమిషన్ పై నిప్పులు చెరిగారు అంతేకాకుండా కమిషన్ పరిధిలో లేని అంశాన్ని ప్రస్తావించడం సమంజసం కాదని వారు అన్నారు విద్యా ప్రమాణాల పెంపునకు విద్యారంగ పురోగతికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులను ప్రజలలో చులకన చేయడం ప్రభుత్వానికి తగదన్నారు ఇతర రాష్ట్రాల్లో తెలంగాణలో కంటే ఎక్కువ జీతాలు ఉన్నాయని విదేశాలలో అయితే జీతాలతో పాటు ఉపాధ్యాయులకు మరింత గౌరవం ఉంటుందని వారన్నారు ఉద్యోగ ఉపాధ్యాయుల జీతభత్యాలు ధరల పెరుగుదల జీవన ప్రమాణాల ఆధారంగా పీఆర్సీ కమిషన్ నిర్ణయిస్తుందని కమిషన్ కు ఏమి సంబంధమని వారు అభిప్రాయపడ్డారు డిఏ పీఆర్సీ లు అడగకుండా ఇది ఎత్తుగడలో భాగమని వారు ఆరోపించారు వెంటనే కమిషన్ ఈ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు



# మత్స్య కార్మికులకు ఉపాధి కల్పించేందుకు పథకాలు: కలెక్టర్ గరిమ అగ్రవాల్

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

మత్స్య కార్మికులకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్నదని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నర్సింగాపూర్ గ్రామంలో రూ. 8 లక్షల 91 వేలతో మంచినీటి చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయగా, శుక్రవారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ శ్రీనివాస్, ఎన్ ఎఫ్ డీబీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ కన్నప్ప, నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎస్వీ మురుగన్, జిల్లా మత్స్య అధికారి సౌజన్యతో కలిసి ప్రారంభించారు. నర్సింగాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి అందించారు. అనంతరం చేప పిల్లల పెంపకం చేసే యూనిట్ ను ప్రారంభించారు. చేప పిల్లల ఉత్పత్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులకు చేప పిల్లలకు వేసే దాణా, మందులు, చేపల వేటలో వినియోగించే వలలు, పరికరాలు పంపిణీ చేశారు. అనంతరం మొక్కలు నాటారు. మంచినీటి చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఉపాధి పొందేందుకు ఎంతో ఉపయోగ పడుతుందని వివరించారు. ఆర్థికంగా బలపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం ప్రెసిడెంట్ చొప్పరి రాంచంద్రం, అధికారులు ప్రకాష్ ముత్తు, సునీల్ కుమార్, విద్యాసాగర్ రెడ్డి, రామచంద్రన్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన అదనపు కలెక్టర్

సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో ఫిబ్రవరి 27.

జిల్లా అదనపు కలెక్టర్ (రాదీ) ఫైజాన్ అహ్మద్ మల్కాజ్‌గిరికి బదిలీ అయ్యారు. జిల్లాకు నూతనంగా బదిలీపై వచ్చిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, శుక్రవారం సాయంత్రం, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను తన ఛాంబర్ లో పూల మొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్, అదనపు కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.



ప్రజావీక్షణం దినపత్రిక

GENERAL NEWS

01 గురువారం, జనవరి 2026

www.prajaveekshanam.in

## సికింద్రాబాద్ నియోజక వర్గంలో పాదయాత్ర చేసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**తెలంగాణ ఫిబ్రవరి 27 ప్రజా వీక్షణం:**

ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ 150డివిజన్ల నుండి 300డివిజన్లు పెరిగాయి హైదరాబాద్ ఎవరూ ఊహించని విదంగా అభివృద్ధి చెందుతుంది విస్తరిస్తోంది మౌళిక సౌకర్యాల కల్పనలో గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది నీటి సమస్య, డ్రైనేజీ సమస్య అన్ని అలాగే ఉన్నాయి కేవలం గచ్చిబౌలి ప్రాంతంలో తమ హైదరాబాద్ నుండి 70శాతం రెవిన్యూ రాష్ట్రానికి వస్తుంది కానీ అందులో కనీసం 7శాతం కేటాయింపు లేదు కాంట్రాక్టర్లు తమ బిల్లుల కోసం తంటాలు పడుతున్నారు వీధి దీపాల కోసం కార్పొరేటర్లు ధర్నా చేశారు అప్పుడు తూతూ మంత్రంగా వీధి దీపాలు ఇచ్చారు చిన్న వర్షానికే ఇళ్లలోకి నీరు వచ్చే పరిస్థితి ఉన్న కాలువలు, నాలలోని స్లిట్ తీయడానికి అవసరమైన అధునాతన టెక్నాలజీ లేదు ఇంకా కొన్ని ప్రాంతాల్లో మూడు నాలుగు రోజులకు ఒక సారి నీటి సరఫరా అవుతుంది జీహెచ్ఎంసీ కి సంబంధించిన నిధులు బ్యాంక్ లలో ఉండే కానీ ఇప్పుడు అప్పులలో ఉన్న పరిస్థితి బీ ఆర్ ఎస్ ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి మెట్రోను కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని ముఖ్యమంత్రి ఆరోపిస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రాపసాల్ వెళితే కదా సరైన డీ పీ ఆర్ ను జీ హెచ్ ఎంసీ అప్రూవల్ తో కేంద్రానికి పంపాలి అప్పుడు క్యాబినెట్ ఆమోదం లభిస్తది 2ఏళ్లు కాలయాపన చేసి నేను లెటర్ రాస్తే అప్పుడు డీ పీ ఆర్ పంపించారు.ఇప్పుడు అప్రూవల్ వచ్చింది. ప్రయాణికులకు అవాంతరాలు కలుగకుండా, ఎటువంటి తప్పులు జరుకుండా చర్యలు తీసుకుంటు రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేస్తున్నాము మెట్రో విషయంలో మూడవ దశకు ప్రధాని మోడీ సానుకూలంగా ఉన్నారు కానీ రాష్ట్ర ప్రభుత్వం నుండి డీపీఆర్ పంపించలేదు మూసి ప్రక్షాళనకు బీజేపీ వ్యతిరేకం కాదు కానీ అన్ని అనుమతులతో 50ఏళ్లుగా నిర్మించుకొని ఉంటున్న ఇళ్లను, అపార్ట్మెంట్ లను, గుడులను తొలగించడాన్ని వ్యతిరికిస్తాం కూలి నాలి చేసుకుని కట్టుకున్న పేద ప్రజల ఇళ్లను తొలగించవద్దు ప్రభుత్వాలు కేవలం రియల్ ఎస్టేట్



వ్యవహారంగా చూస్తున్నాయి రీజనల్ రింగ్ రోడ్డు ను నేనే ప్రకటించాను నేను ఈ ప్రకటన చేసినప్పుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లోనే లేడు ఇప్పుడు ఆ రింగ్ రోడ్డును నేనే అడ్డుకుంటున్నట్లు రేవంత్ రెడ్డి ఆరోపించడం సిగ్గు చేటుచీ యదాద్రి, కొమరవేల్లిలకు రైల్వే స్టేషన్లు ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని ఒప్పించింది నేను ఒరిజినల్ అభివృద్ధి జీహెచ్ఎంసీలో కావడం లేదు.రైల్ ఎలివేటెడ్ కారి డర్ లో భాగంగా 7 బులెట్ రైళ్లు కేంద్రం ప్రకటించింది.అందులో మూడు రైళ్లు సికింద్రాబాద్ కె తీసుకువచ్చిన ఘనత కిషన్ రెడ్డిది.హైద్రాబాద్ లో సైన్స్ సిటీ, కవచ్ ఫ్యాక్టరీ లాంటివి వస్తున్నాయి పెన్షన్లు, డబుల్ బెడ్ రూమ్ ల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయలేదు ముఖ్యమంత్రి దేశ ప్రధాని మోడీని తరిమి కొడుతానంటున్నాడు మజ్లీస్ పార్టీ అమాయక ప్రజల ఓట్లను కాంగ్రెస్ పార్టీకి అమ్ముకుంది గ్రేటర్ హైద్రాబాద్ మేయర్ ను మజ్లీస్ కు అమ్ముకోవాలని కాంగ్రెస్ చూస్తుంది దీనిని ఎట్టిపరిస్థితుల్లోనూ అడ్డుకొని తీరుతాము

## ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్న కాల్వశ్రీరాంపూర్ వాసి వొడ్నాల శివలింగం

**కాల్వ శ్రీరాంపూర్, ఫిబ్రవరి 27, ప్రజా వీక్షణం :**

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన వొడ్నాల శివలింగంకు ఉస్మానియా విశ్వవిద్యాలయం వాణిజ్య విభాగం నుండి డాక్టరేట్ ( పీహెచ్ .డి .) పట్టా ప్రదానం చేయబడింది. ఈ విషయాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షా విభాగం అధికారిక పత్రికా ప్రకటన ద్వారా వెల్లడించింది.శివలింగం "ఏ స్టడీ ఆన్ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్స్ ఆన్ ఇన్వెస్టర్ ఫైనాన్సియల్ డెసిషన్ మేకింగ్" అనే అంశంపై పరిశోధన నిర్వహించి, తన సిద్ధాంత వ్యాసాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించారు. ఈ పరిశోధనను వాణిజ్య విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం. గంగాధర్ మార్గదర్శకత్వంలో విజయవంతంగా పూర్తి చేశారు. సామాజిక మాధ్యమాలు పెట్టుబడిదారుల ఆర్థిక నిర్ణయాలపై చూపుతున్న ప్రభావాన్ని శాస్త్రీయంగా విశ్లేషిస్తూ ఈ అధ్యయనం రూపొందించబడింది.కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఎం.కాం పట్టాను ప్రతిభతో పూర్తిచేసి గోల్డ్ మెడల్ అందుకున్నారు, అనంతరం యూజీసీ నెట్–జేఆర్ఎఫ్ (యూజీసీ నెట్ జే ఆర్ ఎఫ్ ) మరియు తెలంగాణ రాష్ట్ర సెట్ (టీజీ సెట్ )అర్హతలను సాధించారు.ప్రస్తుతం దేశవ్యాప్తంగా యూజీసీ నెట్–జేఆర్ఎఫ్, సెట్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అచీవర్స్ అడ్డా 24/7 అనే తన స్వంత సామాజిక మాధ్యమ వేదిక ద్వారా బోధన అందిస్తూ మార్గనిర్దేశనం చేస్తున్నారు.ఈ సందర్భంగా తన పరిశోధనకు మార్గదర్శకత్వం వహించిన ప్రొఫెసర్ ఎం. గంగాధర్ కి, వాణిజ్య విభాగంలోని అధ్యాపకులకు, కుటుంబ సభ్యులకు మరియు స్నేహితులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఈ శాస్త్రీయ విజయానికి బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేశారు.

## కమాన్‌పూర్ మైనారిటీలకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వరం

రూ. 50 లక్షల నిధుల విడుదలపై హర్షాతిరేకాలు

కృతజ్ఞత చాటుకున్న ముస్లిం సోదరులు అభివృద్ధి నిధులతో కమాన్‌పూర్ రూపురేఖలు మార్చేలా అడుగులు

మైనారిటీల సంక్షేమమే ధ్యేయం మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,ఫిబ్రవరి 27,ప్రజా వీక్షణం**

తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అండతో కమాన్‌పూర్ మండలంలోని మైనారిటీ ప్రాంతాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయి.నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి, ముస్లిం మైనారిటీల అభ్యున్నతి కోసం ఏకంగా రూ. 50 లక్షల ప్రత్యేక నిధులను మంజూరు చేయడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.ఈ నిధుల కేటాయింపు పట్ల కృతజ్ఞతగా, శుక్రవారం కమాన్‌పూర్ మండల కేంద్రంలోని జామా మస్జిద్ వద్ద ముస్లిం మైనారిటీ సోదరులు భారీ ఎత్తున తరలివచ్చి మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు





మాట్లాడుతూ.మైనారిటీల అవసరాలను గుర్తించి,అడగకుండానే భారీ నిధులు కేటాయించిన పెద్దమనసు మంత్రి దంటూ ప్రశంసలు కురిపించారు.

**నిధుల కేటాయింపు వివరాలు**

మంత్రి కేటాయించిన రూ. 50 లక్షల నిధులు మండలంలోని పలు ప్రాంతాలకు ఈ క్రింది విధంగా విభజించబడ్డాయి:జామా మస్జిద్ (కమాన్‌పూర్): రూ. 10 లక్షలు.ఖబరస్తాన్ అభివృద్ధి: రూ. 20 లక్షలుమహమ్మదీయ మస్జిద్(గుండారం): రూ. 10 లక్షలు నూరాణి మస్జిద్.(రొంపికుంట): రూ. 10 లక్షలు ఈ నిధులతో ఆయా ప్రార్థనా మందిరాల ఆధునీకరణ,సౌకర్యాల కల్పన జరగనుంది. ముఖ్యంగా ఖబరస్తాన్ అభివృద్ధికి రూ. 20 లక్షలు కేటాయించడం పట్ల స్థానికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గ్రామ ముస్లిం మైనారిటీ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ చేస్తున్న కృషిని కూడా ఈ సందర్భంగా నేతలు కొనియాడారు.పాల్గొన్న ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్,ఉపసర్పంచ్ రఫిక్ సోహెల్ మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల పక్షపాతి అని, శ్రీధర్ బాబు నాయకత్వంలో మండలం మరింత అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కమిటీ వైస్ ప్రెసిడెంట్ రఫిక్ అహ్మద్ ఖాన్,మాజీ కో–ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ ముస్తాక్, అబ్దుల్ ఖాలీక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఇక్బాల్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ యూసుఫ్ లల్లు, మహమ్మద్ షౌకత్,ముజాహిద్, మహమ్మద్ తాజ్, తాజ్ బాబా,కలీం తో పాటు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

ఎన్.శంకర్,మండల విద్యాధికారి,సదాశివపేట మం,

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి 27 ప్రజా వీక్షణం :**

శుక్రవారం రోజున సదాశివపేట మండలములోని ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.స్వయం పరిపాలన దినోత్సవంలో జిల్లా కలెక్టర్ గా డి.స్వాతి,డిఈవో గా స్పందన, ఎంఈవో హరిక, కాంప్లెక్స్ హెచ్ఎం ఆర్.రుషి, హెచ్.ఎం వై.వర్షిని. మిగతా కొందరు విద్యార్థులు టీచర్స్ వ్యవహరించారని తెలిపారు,అనంతరం ముగింపు కార్యక్రమం పాఠశాల హెచ్.ఎం.నాగరాణి అధ్యక్షతన జరిగిందని, ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ నిఖిత బింబాచారి హజరై, విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించుకోవాలని, బాగా చదివి, సమాజానికి సేవ చేయాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఆదర్శ కమిటీ చైర్మన్ అమృతమ్మ, టీచర్స్ ఉమాదేవి,రమేష్ కుమార్, ప్రభాకర్ రెడ్డి కరామతుల్లా, టీచర్స్ యూనియన్ నాయకులు ప్రవీణ్,శ్రీనివాస్, సిఆర్పిలు మల్లేశం,రాజేశ్వర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.



## మధురిమలు' రూపకర్త ఈర్ల సమ్మయ్యకు ఘన సన్మానం

---అధికారుల చేతుల మీదుగా సేవా పురస్కారం అందజేత

---మధురిమల రూపకర్త ఈర్ల సమ్మయ్యకు దక్కిన అరుదైన గౌరవం

---అభినందించిన ఎంపీడీవో, తాహసిల్దార్, ఎంఈఓ

**కాల్వ శ్రీరాంపూర్, ఫిబ్రవరి 27, ప్రజా వీక్షణం :**

కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య 2026 సంవత్సరానికి గాను ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేవా పురస్కారానికి ఎంపికయిన విషయం తెలిసిందే. ఈనెల 22న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లాలో ఈ అవార్డు ప్రదానోత్సవం జరిగింది. కానీ ఈర్ల సమ్మయ్య అంత దూరం రాలేనని చెప్పడంతో నిర్వాహకులు కొరియల్ లో పురస్కార పత్రం, జ్ఞాపిక, శాలువాను పంపించారు. బుధవారం అధికారులతో సన్మానం చేయించుకోవాలని వారు సూచించిన నేపథ్యంలో బుధవారం ఈర్ల సమ్మయ్య కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఎంపీడీవో కలికోట రామ్మోహన్, తాహసిల్దార్ జగదీశ్వర్ రావు, ఎంఈఓ సిరిమల్ల మహేష్ చేతుల మీదుగా ఘన సన్మానం పొందారు. సేవా పురస్కారాన్ని అందజేసిన ఎంపీడీవో, తహసిల్దార్, ఎంఈఓ ఈర్ల సమ్మయ్యను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యా, సాహిత్య, సామాజిక రంగాల్లో ఈర్ల సమ్మయ్య చేస్తున్న సేవలను వారు కొనియాడారు. ఈర్ల సమ్మయ్య మునుముందు మరెన్నో పురస్కారాలు అందుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈర్ల సమ్మయ్య విద్యా, సామాజిక, సాహిత్య రంగాల్లో విశేషంగా సేవ చేస్తున్నందుకు గాను సేవా అవార్డు అందుకున్నారు. ఈర్ల సమ్మయ్య అంకిత భావంతో పని చేస్తూ పాఠశాలలను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని, అనేక వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ పిల్లల సర్వతోముఖాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారు. తాను పని చేస్తున్న పాఠశాల గ్రామాల్లో డ్రాపవుట్స్ లేకుండా చేయడమే కాకుండా, మధ్యలో బడి మానివేసిన వారిని చదువు కొనసాగించేలా ప్రోత్సహిస్తున్నారు. అంతే కాకుండా 'మధురిమలు' అనే నూతన తెలుగు లఘు కవితా ప్రక్రియను ప్రారంభించి ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని రచయితలు, కవుల చేత రచనలు చేయిస్తూ, సామాజిక మార్పుకు కృషి చేస్తున్నారు. మేఘనా సాహితీ కళావేదిక ద్వారా ఆన్లైన్లో



మధుర కవి భూషణ, మధుర కవి విభజన, సహస్ర మధురకవిభూషణ, సహస్ర మధుర పురస్కారాలను అందజేస్తూ కవులు, రచయితలను ప్రోత్సహిస్తున్నారు. నిరుపేదలు, నిరాశ్రయులు, ఆపదలో ఉన్న వారిని ఆదుకొంటూ పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈర్ల సమ్మయ్య పాఠశాలల్లో పలు వినూత్న కార్యక్రమాలతో పాటు వివిధ రకాల బోధనా రీతులను అమలు చేస్తూ పిల్లల్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ఉన్నత స్థాయి అధికారుల ద్వారా సేవా పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈర్ల సమ్మయ్యకు సేవా పురస్కారం రావడం పట్ల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, ప్రజలు పలువురు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## కల్వచర్లలో ఉత్సాహంగా సాగుతున్న కుట్టు మిషన్ శిక్షణ తరగతులు

ఉచిత కుట్టు శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

కుట్టు శిక్షణ తరగతుల పరిశీలన

ప్రభుత్వ పథకాలను మహిళలు అందిపుచ్చుకోవాలి

కల్వచర్ల సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి దంపతులకు ఘన సన్మానం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,ఫిబ్రవరి 27,ప్రజా వీక్షణం**

పెద్దపల్లి జిల్లా,రామగిరి మండలం,కల్వచర్ల గ్రామ మహిళలు ఆర్థికంగా ఎదగాలని,స్వయం ఉపాధి ద్వారా తమ కాళ్లపై తాము నిలబడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోందని సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి అన్నారు.కల్వచర్ల గ్రామంలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఆధ్వర్యంలో మహిళల కోసం నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులను శుక్రవారం సందర్శించి,పర్యవేక్షించారు.ముందుగా,శిక్షణను నిర్వహిస్తున్న అధికారులు సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామిని ఘనంగా సన్మానించారు.అనంతరం సర్పంచ్ శిక్షణ తరగతులను క్షుణ్ణంగా పరిశీలించి,మహిళలతో మాట్లాడారు.ఈ సందర్భంగా సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి మాట్లాడుతూ "మహిళా సాధికారతే ధ్యేయంగా ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని గ్రామ మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలి.కేవలం శిక్షణకే పరిమితం కాకుండా,దీనిని ఒక ఉపాధి మార్గంగా మలుచుకుని ఆర్థిక పరిపుష్టి సాధించాలి"అని సూచించారు.కుట్టు శిక్షణ ద్వారా మహిళలు ఇంటి వద్దే ఉంటూ గౌరవప్రదమైన ఆదాయాన్ని పొందవచ్చని,ఇది వారి కుటుంబ జీవనోపాధికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.గ్రామంలోని మహిళలు ఆసక్తిగా శిక్షణ పొందడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం పద్మ, సెర్ప్ ఎస్ ఇ ఆర్ పి కమ్యూనిటీ కోఆర్డినేటర్ బి.శ్రీధర్,ఎం ఎస్ ఎం ఏ కోఆర్డినేటర్ రేష్మ, వీఓఏలు కనకలక్ష్మి, స్వప్న, శిక్షకులు రమ, శ్యామల మరియు పెద్ద సంఖ్యలో శిక్షణ పొందుతున్న మహిళలు పాల్గొన్నారు.





## నేడు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**మెదక్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 27 ప్రజా వీక్షణం:**

మాసాయిపేట మండలం హకీంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.శివ్వంపేట మండలం జీవన్ దివ్య గార్డెన్స్ లో జరిగిన వివాహానికి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు..నర్సాపూర్ శ్రీ సాయి కృష్ణా గార్డెన్స్ లో జరిగిన వివాహానికి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు క్లీన్ చీట్ ఇచ్చిన రౌస్ అవెన్యూ కోర్టు

**హైదరాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 27,ప్రజా వీక్షణం :**



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట .ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు క్లీన్ చీట్ ఇచ్చిన రౌస్ అవెన్యూ కోర్టు .కవితపై సిబిఐ నమోదు చేసిన అభియోగాలన్నిటిని కొట్టివేసిన కోర్టు .ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన సిబిఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్ .కవితతో పాటు ఈ కేసులో ఉన్న 23 మంది నిందితులు తప్పు చేశారని సాక్షాదారాలు లేవని స్పష్టం చేసిన కోర్టు ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ కె. కవిత, ఆమె ఆడిటర్ బుచ్చి బాబుతో సహా ఇతర నిందితులపై నమోదు చేసిన కేసులను రౌస్ అవెన్యూ కోర్టు కొట్టివేసింది. ఆప్ నాయకులు మనీష్ సిసోడియా, అరవింద్ కేజ్రీవాల్, ఇతర నిందితులపై సీబీఐ దాఖలు చేసిన కేసును కూడా కోర్టు కొట్టివేసింది. ఇరువైపుల నుండి వివరణాత్మక వాదనలు విన్న తర్వాత ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. తన ఉత్తర్వులో, కేసు నమోదు మరియు దర్యాప్తు విధానాన్ని తీవ్రంగా విమర్శిస్తూ, కోర్టు సీబీఐపై తీవ్ర విమర్శలు చేసింది. ప్రక్రియలో తీవ్రమైన లోపాలను గమనించిన కోర్టు, కేసు నమోదు మరియు దర్యాప్తు నిర్వహణ రెండింటిలోనూ ఏజెన్సీ విధానాన్ని తప్పుపట్టింది, చివరికి నిందితులందరిపై అభియోగాలను కొట్టివేసింది.

# జాతీయ స్థాయి ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలి

## ఓసి జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు

**తెలంగాణ ఫిబ్రవరి 27,ప్రజా వీక్షణం:**

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు, ఓసి ల సంక్షేమం కోసం జాతీయ స్థాయి ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని పలు డిమాండ్లతో ఫిబ్రవరి 23న దేశ రాజధాని డిల్లీలో జాతీయ స్థాయి భారీ మహా ధర్నా నిర్వహించి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చామని ఓసి జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు తెలిపారు. ధర్నాలో పాల్గొని విజయవంతం చేసి శుక్రవారం కరీంనగర్ కి చేరుకున్న పోలాడి రామారావుకు శనివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పలువురు ఓసి ఐకాస నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో రామారావు మాట్లాడుతూ, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను దేశవ్యాప్తంగా పటిష్టంగా సంపూర్ణంగా అమలు చేయాలని, ఈడబ్ల్యూఎస్ కి కేటాయించగా మిగిలిపోయిన బ్యాక్ లాగ్ పోస్టులను ఈడబ్ల్యూఎస్ వారితోనే వెంటనే భర్తీ చేయాలని, ఈడబ్ల్యూఎస్ అర్హతకు 10 లక్షల రూపాయల వార్షిక ఆదాయ పరిమితిని విధించాలని, రైతు భీమా వయోపరిమితిని 70 ఏళ్లకు పెంచాలని, రైతుల పంటలకు గిట్టుబాటు ధర నిర్ణయించే రైతుల భాగస్వామ్యం ఉండే రైతు చట్టం తేవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఢిల్లీలో ఓసి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి భారీ మహా ధర్నాలోని డిమాండ్లను అనంతరం కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకు వెళ్ళామన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేరేంతవరకు నిరంతరం పోరాటం చేస్తామన్నారు.ప్రభుత్వాలకు ఆరు నెలల గడువు ఇస్తున్నామని తక్షణమే డిమాండ్లను నెరవేర్చాలని లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పోలాడి రామారావు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐకాస రాష్ట్ర ఉమ్మడి జిల్లా నాయకులు వేముల సుదర్శన్ రెడ్డి, చెన్నాడి నర్సింహారెడ్డి, ఉమ్మడి జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కొత్తకొండ రవీందర్ రావు, తీగల లక్ష్మణ్ రావు, ఏళ్ళల సదానందరెడ్డి, కరివేద సుధాకర్ రెడ్డి, బొంపెల్లి శోభితరావు, బూరుగు అనంతరెడ్డి, తోపుచర్ల శ్రీనివాస్ రావు, విక్రమ నరసింహరావు, దడిగేలా వెంకట్ రావు, పట్నాయక్ తదితరులు ఉన్నారు.



# గ్రూప్ 1 (271 మంది), గ్రూప్ 2 (175 మంది) ఉద్యోగాలు పొందిన అధికారులు ఎం సి హెచ్ ఆర్ డి ఐ లో ఫౌండేషన్ కోర్సును పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.

**హైదరాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 27,ప్రజా వీక్షణం:**

రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు హార్వర్డ్ విశ్వవిద్యాలయం నిపుణులతో ఎగ్జిక్యూటివ్ క్లాసులు నిర్వహించడానికి సంబంధించి త్వరలోనే ఆ యూనివర్సిటీతో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకోబోతున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోనే ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ నిర్వహించే విధంగా డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థతో ఒప్పందం చేసుకోవడానికి హార్వర్డ్ యూనివర్సిటీ సూత్రప్రాయంగా అంగీకరించిందని చెప్పారు.గ్రూప్ × (271 మంది), గ్రూప్ ×× (175 మంది) ఉద్యోగాలు పొందిన అధికారులు ఎం సి హెచ్ ఆర్ డి ఐ లో ఫౌండేషన్ కోర్సును పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. శిక్షణ సందర్భంగా నేర్చుకున్న విషయాలు, ఫీల్డ్ విజిట్ చేసిన సందర్భంగా తెలుసుకున్న అంశాలపై అభ్యర్థులు ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను ముఖ్యమంత్రి పరిశీలించారు. గ్రూప్ × మరియు గ్రూప్ ×× లలో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులందరికీ ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ, "విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేయండి. విధులు, బాధ్యతలు నిర్వర్తించేప్పుడు ఎస్.ఆర్. శంకరన్ ని గుర్తుపెట్టుకోండి. పేదవారికి సహాయం చేసేప్పుడు తల్లిదండ్రులను గుర్తుపెట్టుకోండి. మంచి పని చేయడానికి విచక్షణ, అధికారం ఉంటే సరిపోతుంది. ప్రభుత్వంలో ప్రొసీజర్స్, ప్రాక్టీసెస్ ఉంటాయి. అర్థం కానప్పుడు కామన్ సెన్స్ పెద్ద అసెట్. చట్టాలు, నియమాలు, ఆదేశాలు పని చేయకుండా ఆపడానికి కాదు. పది మందికి సహాయం చేయడానికి, పదిమందికి ఏ విధంగా సహాయ పడగలమో ఆ రకంగా ముందుకు వెళ్లాలి. మొన్న విద్యార్థులు, నిన్న నిరుద్యోగులు, ఈనాడు తెలంగాణ ప్రభుత్వంలో అధికారులు. ప్రభుత్వ ప్రతినిధులుగా ప్రజా పాలనను 4 కోట్ల ప్రజలకు అందించడానికి ఈ శిక్షణ, అనుభవం పూర్తిగా వినియోగించడానికి సంసిద్ధులయ్యారని నేను విశ్వసిస్తున్నా. తెలంగాణ ప్రాంత ప్రజలు ఆకలినైనా సహిస్తారు కానీ, ఆధిపత్యాన్ని స్వీకరించరు. కొన్ని దశాబ్దాలు రాచరికం నుంచి ప్రజాస్వామ్యం వరకు సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం ఈ ప్రాంత ప్రజలు కొట్లాడారు. ఎంతో మంది ప్రాణత్యాగం చేశారు. దశాబ్దాలపాటు వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని జీవిత ఆశయంగా, ఒక లక్ష్యంగా ముందుకు వెళ్లాలని లక్షలాది మందితో పోటీ పడి ఈ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. 2011 లో నిర్వహించిన గ్రూపు 1, ఆ తర్వాత 2025 వరకు నిర్వహించలేని పరిస్థితుల్లో ప్రజాప్రభుత్వం మీ ఆకాంక్షలకు అనుకూలంగా పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను సమూలంగా ప్రక్షాళన చేసి, గ్రూప్ 1 నిర్వహించాం. ఎన్నో కఠిన పరీక్షలు నిర్వహించినా ఈ ఉద్యోగాలను కొనుక్కున్నారని కొందరు ప్రచారం చేయడమే కాకుండా న్యాయస్థానాలను ఆశ్రయించారు.




మీ తల్లిదండ్రులు కన్న కలలు నిజమవుతున్న సమయానికి 24 గంటలు తిరక్కముందే కుట్రలు పన్నారు. ఎంతో కష్టపడి మెరిట్‌లో ఎంపికయ్యారు. మీ శ్రమను గుర్తించి న్యాయస్థానాల్లో కొట్లాడి మీ కన్న కలలను సాకారం చేయడానికి ప్రభుత్వం మీ పక్షాన నిలబడింది. ఒక అధికారిగా గుర్తింపు పొందాలంటే 30–35 సంవత్సరాల పాటు నిబద్ధతతో పనిచేయాల్సి ఉంది. ఉద్యోగంలో మీరు చూపే చొరవనే ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేస్తాయి. ఈ ప్రభుత్వానికి మీరే కళ్లు, చెవులు, మీరే మా ప్రతినిధులు. ప్రభుత్వం పాలసీ చేయొచ్చు. ఎంత గొప్ప నిర్ణయాలు చేసినా అధికారులు ప్రదర్శించే చిత్తశుద్ధి ప్రభుత్వానికి మంచి పేరు తెస్తుంది. హెచ్‌ఆర్డీలో శిక్షణ పూర్తి చేసుకున్న వారంతా ప్రభుత్వ ప్రతిష్టను నిలబెట్టడానికి ప్రయత్నిస్తారని భావిస్తున్నా. తెలంగాణ ప్రభుత్వంలో చేయబోయే ఈ ఉద్యోగం 4 కోట్ల మంది ప్రజలతో అనుబంధం. మీ జీవిత కాలం గుర్తు పెట్టుకునే, మరిచిపోలేని భావోద్వేగం. జీవితంలో సెటిల్ కావాలని రకరకాల ఆలోచనలతో కొన్ని తప్పిదాలు చేస్తుంటారు. గరం, నరం, బేషరం.. అన్న నానుడిని తప్పు అని రుజువుచేస్తూ పదవీ విరమణ చేసే సమయానికి కూడా గరంగానే ఉండాలని నా ఉద్దేశం. నిబద్ధతతో పనిచేయండి. మిమ్మల్ని ఈ స్థాయిలో నిలబెట్టడానికి మీ తల్లిదండ్రులు రెక్కలు ముక్కలు చేసుకుని రూపాయి రూపాయి జమ చేసి చదివించారు. వారిని బాగా చూసుకోండి. తల్లిదండ్రులను బాగా చూసుకోని వారికి గతంలో చెప్పినట్టే ఉద్యోగుల జీతాల్లోంచి కొంత కోత పెట్టి తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేస్తాం. ఇందుకు సంబంధించి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో చట్టం చేయబోతున్నాం" అని ముఖ్యమంత్రి చెప్పారు.

# శ్రీశైలం నిర్వాసితుల 98 జి. ఓ సమావేశం పెబ్బేర్

**ప్రజా వీక్షణం న్యూస్ చిన్నంబావి మండలం ఫిబ్రవరి 27**

శ్రీశైలం నిర్వాసితులకు సంబంధించిన విషయమై పెబ్బేర్ లో నిర్వహించిన అత్యవసర సమావేశంలో నిర్వాసితులు పాల్గొని పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యమాలు గానీ, రిలే నిరాహార దీక్షలు గానీ తాత్కాలికంగా కొంత సమయం తీసుకోవాలని సమావేశం నిర్ణయించింది. ప్రభుత్వం వద్ద నిర్వాసితుల సమస్యపై సానుకూల స్పందన ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్వాసితుల సంఘం సభ్యులు డాగోజీ రావు, శ్రీనివాసులు, సుధాకర్, రంగస్వామి, తదితర నాయకులు తెలిపారు. ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి జట్రపోల్ నిండు బహిరంగ సభలో నిర్వాసితులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు, ఇచ్చిన హామీలు అమలు చేయాలని వారు కోరారు. అలాగే మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా నిర్వాసితుల సమస్యలపై సానుకూలంగా ఉన్నారని సమావేశంలో వెల్లడించారు. అందువల్ల సమన్వయంతో ముందుకు సాగుతూ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు కొంత సమయం కేటాయించాలని సమావేశం అభిప్రాయపడింది. రాబోయే రెండు మూడు రోజుల్లో మంత్రిని కలిసి నిర్వాసితుల ఉద్యోగాలు తదితర అంశాలపై చర్చించేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈరోజు జరిగిన సమావేశంలో ఇదే తుది నిర్ణయంగా నిర్వాసితులు నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితులు పాల్గొన్నారు.



# ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, డిఫెన్సివ్ డ్రైవింగ్ ద్వారా ప్రమాదాలను నివారించవచ్చు





**రోడ్డు ప్రమాదాల తగ్గుదలలో డ్రైవర్ల పాత్ర కీలకం**

**కమీషనరేట్ పరిధిలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరాలు:**

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**గోదావరిఖని ఫిబ్రవరి 27 ప్రజా వీక్షణం**

ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, డిఫెన్సివ్ డ్రైవింగ్ ద్వారా ప్రమాదాలను అరికట్టాలని డీసీపీలు, ఏసీపీలు పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా చేపట్టిన 'అరైవ్అలైవ్' రెండో విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటో, వ్యాన్, టాక్సీ, లారీ డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించబడ్డాయి.సీపీ ఆదేశాల మేరకు డీసీపీలు, ఏసీపీలు, సీఐలు కంటి వైద్య శిబిరాలను నిర్వహించి అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ముఖ్యంగా కొంతమందికి కలర్ బ్లైండ్ సమస్య ఉండడం, వయస్సు పెరిగే కొద్దీ కంటి చూపు మందగించడం వంటి సమస్యలు ఎదురవుతాయని చెప్పారు.అలాంటి వారు కంటి పరీక్షలు చేయించుకొని తగిన చికిత్స పొందాలని సూచించారు. డ్రైవర్లకు కంటి చూపు సక్రమంగా ఉండటం అత్యవసరమని పేర్కొన్నారు.కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని తెలిపారు.పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల వ్యాప్తంగా వ్యాన్,లారీ,ఆటో, టాక్సీ డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ శిబిరంలో అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందించడంతో పాటు తగిన చికిత్సను కూడా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా అందించబడుతుందని వివరించారు.డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై పలు ముఖ్య సూచనలు చేశారు. వాహనాలు నడిపేటప్పుడు వేగ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రహదారి సూచనలను గౌరవించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని, కారులో సీట్ బెల్ట్ మరియు ద్విచక్ర వాహనంపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగించరాదని, అలసట లేదా నిద్రలేమి ఉన్నప్పుడు వాహనం నడపవద్దని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించిన లైసెన్స్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ వంటి పత్రాలు చెల్లుబాటు అయ్యేలా చూసుకోవాలని సూచించారు.అలాగే బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో నిరంతరం పరిశీలించాలని తెలిపారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న జాగ్రత్త ప్రాణాలను కాపాడగలదని డీసీపీలు,ఏసీపీలు పేర్కొన్నారు. ఈ శిబిరం ద్వారా సుమారు 300 మంది డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ప్రమాదరహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు కోరారు.

# రామగుండం నియోజకవర్గం స్వచ్ఛంద సంఘాల ఐక్యవేదిక కమిటీ ఏర్పాటు

**గోదావరిఖని ఫిబ్రవరి 27 ప్రజా వీక్షణం**



రామగుండం నియోజకవర్గంలోని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు సభ్యులు సమావేశమై, 202627 ఆర్థిక సంవత్సరానికి గాను ఐక్యవేదిక కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేసుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడిగా అయిత శివకుమార్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీ వివరాలు: అధ్యక్షుడు: అయిత శివకుమార్ గౌరవ అధ్యక్షులు: మంచికట్ల దయాకర్ముఖ్య సలహాదారులు: పల్లెర్ల రమేష్ వర్కింగ్ అధ్యక్షులు: మద్దెల దినేష్ఉపాధ్యక్షులు: గోలివాడ చంద్రకళ, ఇందారపు సునీత, జక్కని శ్రీలత ప్రధాన కార్యదర్శి: దుర్గం నగేష్ రావు కోశాధికారి: పైడి సాయికుమార్ సంయుక్త కార్యదర్శులు: కత్తెరమల్ల రాజలింగం, కంది సుజాత, మందల రమాదేవి ప్రచార కార్యదర్శులు: బిల్లా శ్రీదేవి, గాదం సరిత లక్ష్మి, కంకటి రవి గౌడ్ సోషల్ మీడియా ఇన్‌చార్జ్: చీమల నందన్ గౌరవ సభ్యులు: కొండ రమాదేవి, కంపెల సుశీల, ఇమ్మిడి శారద, గుర్రం మమత, సిహెచ్ భాగ్యలక్ష్మి, లంక సురేష్ రాబోయే కాలంలో స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో సేవా కార్యక్రమాలను మరింత విస్తరింపజేసి, సమాజ సేవలో ఐక్యవేదిక కీలక పాత్ర పోషించనుందని తెలియజేశారు.ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అయిత శివ కుమార్ అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ప్రజలకు సేవ చేసే అదృష్టం రావడం గొప్ప భాగ్యంగా భావిస్తూ, పరికిపండ్ల నరహరికి కూడా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



# తెలంగాణ ప్రభుత్వ పాలనపై నిరాశ పడుతున్న రైతాంగం

## యూరియా బస్తాల ఆన్లైన్ విధానాలు అతిగా మోసాలు

**మధ్య దళారుల చేతుల్లోకి యూరియా బస్తాల రవాణ**

**అటు ప్రభుత్వాన్ని ఇటు రైతులను భారీగా మోసగిస్తున్న మధ్య దళారులు**

**ఇదేమిటని ప్రశ్నిస్తే మీకు దిక్కున చోట చెప్పుకోండి అంటున్నారు**

**ఏం చేయాలో తోచక రెండు వేలకు యూరియాబస్తా కొని నష్టపోతున్న రైతులు**

**ఆరుగాలం కష్టపడితే చేతికి మిగిలేది అప్పు లేనా??**

**పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో**

**ఏ నాడు కూడా రైతాంగం మోసపోలేదు!!**

**గ్రామాల్లో రైతుల ఆందోళన పై ప్రజా వీక్షణం ప్రత్యేక ఫోకస్**

**.. పారుపల్లి రాజలింగం..**

**గోదావరిఖని ఫిబ్రవరి 27 ప్రజా వీక్షణం**

పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా విస్తరించిన రైతాంగం ప్రభుత్వం ఆన్లైన్ పేరుతో ఎకరాకు మూడు బస్తాలు చొప్పున ఇస్తున్న యూరియా బస్తాల పంపిణీలు అనేక అవకత జరుగుతున్నాయి మధ్య దళారుల అధిపత్యము ఎక్కువై రైతులకు మోసం చేస్తూ ప్రభుత్వాన్ని తప్పుతో పట్టిస్తూ సొమ్ము చేసుకుంటున్న సంఘటనలు కోకోలోలుగా జరుగుతున్నవి .ఈ విషయమై ప్రజా వీక్షణం పెద్దపెల్లి జిల్లాలో పెద్దపల్లి రామగుండం ,మంథని,, నియోజకవర్గాల పరిధిలో విస్తరించి ఉన్న రైతులతో యూరియా బస్తాల విషయమై ప్రస్తావించగా కన్నీరు మున్నీరుగా విలపిస్తూ 300కు వచ్చే యూరియా బస్తాను కొన్ని సందర్భాలలో 2000 రూపాయలు పెట్టి బ్లాక్లో కొనుకుంటున్న తీరు చూస్తా ఉంటే కండ్లకు రక్తం వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ఒక రైతు నాకు రెండు ఎకరాల పొలం ఉంది రెండు ఎకరాలకు ఆరు బస్తాల యూరియా సబ్సిడీతో ఆన్లైన్ ద్వారా రావాలి కానీ ఆ మధ్య దళారులు ఆ వ్యాపారులు ఆరు బస్తాలు ఇవ్వకుండా ఐదు బస్తాల ఇస్తూ బ్లాక్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరి ఎకరాకు మూడు బస్తాల చొప్పున రెండు ఎకరాలకు ఆరు బస్తాల యూరియా వేయాల్సి ఉండగా ఆ ఒక్క బస్తా తక్కువ ఇవ్వడంతో దానిని బ్లాక్లో 2000 రూపాయల కొని ఎలా మేము కుటుంబాలను పోషించుకోవాలి ఒకసారి అటు ప్రభుత్వ అధికారులు ఇటు వ్యవసాయ అధికారులు ఆలకించాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కొందరు భూస్వాములు మధ్య దళారులతో కుమ్మక్కై ఎక్కడ ఉన్న జిల్లాలో 10 ఎకరాలు నాకు పొలం ఉంది దానికి సంబంధించిన యూరియా ఈ జిల్లాలో ఇవ్వాలని వారితో కుమ్మక్కై వారికి డబ్బులు చెల్లించి ఏదోరకంగా ఆ పది ఎకరాలకు సంబంధించిన యూరియా బస్తాల లోడును ఇక్కడికి తెప్పించుకొని దానిని 1500 నుండి 2000 చొప్పున బ్లాక్లో అమ్ముకుంటూ లక్షలు సంపాదిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ఒక మోతు బారి రైతు తన ఆవేదనను గత ప్రభుత్వం పదేండ్ల లపాలనలో ఏనాడూ కూడా యూరియా బస్తాలను ఆన్లైన్ ద్వారా తీసుకోమని లేక లైన్ల ద్వారా నిలబడి గంటలు రోజుల తర్వాత నిలబడి తీసుకోవాలని ఏనాడూ ఆంక్షలు విధించలేదని మేము మాకెన్ని బస్తాలు కావాలని చెప్పి బిల్లు చెల్లించిన మరో గంటకి ఆ బస్తాలు మా వద్దకు వచ్చేటివి అని మా ఊర్లు చేరేటివని వాటితో మేము పొలాలను పచ్చని పైర్లుగా తీర్చిదిద్దుకొని మంచి దిగుబడిని తీసుకుంటూ కొనసాగించుకున్నామని అది ఈనాడు మాకు కరువైపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎందుకు ఇలాంటి పరిస్థితి వచ్చింది అంటూ వారికి వారే ప్రశ్నిస్తున్నారు మరికొందరు రైతుబంధు పేరుతో మీకు మేము ఇంకా ఎక్కువ డబ్బులు ఎకరాకు చెల్లిస్తామంటూ మా ప్రభుత్వాన్ని గెలిపించండి మీకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని ఉత్తరప్రగాలు బలికిన ఆనాటి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఈనాడు తుంగలో తొక్కి సంవత్సరానికి రెండుసార్లు ఇచ్చేది ఇప్పుడు రెండున్నర సంవత్సరాలయింది ఐదుసార్లు ఇవ్వాల్సిన రైతుబంధు కేవలం రెండుసార్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారని అది ఎన్నికల ముందు అందరికీ ఇవ్వగా ఆ తర్వాత కొంతమందికి మాత్రమే ఆంక్షలు విధించి రైతుబంధు ఇచ్చారని నమ్మి మోసపోయి ఓటు వేసి ప్రభుత్వాన్ని గెలిపించినందుకు రైతాంగానికి ఇదేనా ప్రభుత్వం ఇచ్చే బహుమతి ప్రజాస్వామ్యవాదులు ఇచ్చే బహుమతి అంటూ ప్రశ్నిస్తున్నారు అలాగే వృద్ధులు కాస్త ముందుకు వచ్చి ఆనాటి ప్రభుత్వం 2000 రూపాయల ఫించను మాకు ఇస్తే ఈ ప్రభుత్వం ఎన్నికల సమయంలో నాలుగు వేలు ఇస్తానని చెప్పి మొండి చేయి చూపించి మా ఓట్లతోటి గెలుపొంది ఈనాడు మమ్మల్ని పట్టించుకోవడం లేదంటూ ఆరోపిస్తున్నారు యూరియా మందు వేయకుంటే పొలాలలో పంట దిగుబడి రాదు పంట దిగుబడి రాకుండా ఆరు కాలం కష్టం చేస్తే నష్టాలే తప్ప కుటుంబాలను పోషించలేక ఆత్మహత్యలు చేసుకోవడమే తప్ప మిగిలింది ఏమీ లేదంటూ రైతన్న విలపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సంబంధిత మంత్రులు శాసనసభ్యులు స్పందించి ఈ మధ్య దళారుల వ్యవస్థకు చెక్కు పెట్టించి రైతాంగానికి మీరు ప్రకటించిన విధంగా ఆన్లైన్ ద్వారా ఎకరాకు మూడు బస్తాల చొప్పున యూరియా ఇప్పిస్తే ఎ లాంటి పరిస్థితులు ఉండవని రైతాంగం మొరపెట్టుకుంటున్నారు వీరి మొర ఆలకించిన ప్రజాస్వామ్యవాదులు ప్రజాప్రతినిధులు స్పందించాలంటూ కూడా కుటుంబ సభ్యులతో పాటు రైతులు సహృదయంగా విన్నవించుకుంటున్నారు

ప్రజాపీక్షణం
దినపత్రిక
SPORTS/ BUSINESS
01 గురువారం, జనవరి 2026
www.prajaveekshanam.in

# రింకు తండ్రి ఖాన్‌చంద్ సింగ్ అనారోగ్యంతో మృతి



టీమ్ ఇండియా క్రికెటర్ రింకు సింగ్ కుటుంబంలో విషాదం నెలకొంది. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తండ్రి ఖాన్‌చంద్ సింగ్ అనారోగ్యంతో మృతిచెందారు. స్టేజ్-4 కాలేయ క్యాన్సర్‌తో పోరాడుతూ, శుక్రవారం తెల్లవారుజామున నొయిడాలోని ఓ ఆస్పత్రిలో మరణించారు. తండ్రి అనారోగ్యం విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన చికిత్స పొందుతున్న నోయిడాలోని ఆస్పత్రికి రింకూ వెళ్లారు. ఈ నేపథ్యంలోనే గురువారం రాత్రి జరిగిన జింబాబ్వే మ్యాచ్?కు రింకూ దూరమయ్యారు.ఫిబ్రవరి 26న చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జింబాబ్వేతో జరిగిన 2026 టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లో రింకు ఆడలేదు. తండ్రి ఆరోగ్య పరిస్థితి బాగోలేదని కారణంగా జట్టు నుంచి బయటికి వెళ్లిన రింకు, తండ్రి మరణంతో మళ్లీ జట్టు నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. అతడి స్థానంలో సంజు శాంసన్?ను తీసుకున్నారు. దీంతో అతడు జింబాంబ్వేతో ఆడాల్సిన మ్యాచ్?లో స్థానం కోల్పోయాడు. అభిషేక్ శర్మతో కలిసి సంజు శాంసన్ను ఆ మ్యాచ్?లో ఓపెనింగ్ చేశాడు.రింకు తండ్రి తన కుటుంబాన్ని పోషించడానికి, తన పిల్లలకు మంచి జీవితం అందించడానికి చాలా కృషి చేశారు. గ్యాస్? డెలివరీ మ్యాన్?గా పనిచేస్తూ కుటుంబానికి కావాల్సినవన్నీ సమకూర్చేవారు. కుటుంబం ఆర్థిక పరిస్థితి ఎదుర్కొంటున్నప్పటికీ రింకుకు క్రికెటర్?పై ఉన్న ఆసక్తి గమనించి అతడి కలలు నెరవేర్చేందుకు మద్దతుగా నిలిచాడు. మరోవైపు రింకూ సింగ్ తండ్రి మరణంపై భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కూడా స్పందించారు. రింకు తన క్రికెట్ బాధ్యతలకు కట్టుబడి ఉన్నప్పటికీ, ఈ సమయంలో అతని కుటుంబానికి ఇది చాలా కష్టమైన సమయం అని తెలిపారు. రింకు తండ్రి మరణం వార్త విని ఆయన చాలా బాధపడ్డారని, తన ప్రార్థనలు ఎల్లప్పుడూ రింకు కుటుంబంతో ఉంటాయని పేర్కొన్నారు. ఇటీవల ఈ విషయంపై రింకు మాజీ కోచ్? మసూద్ అమిని స్పందిస్తూ ఖాన్చంద్ సింగ్ అడ్వాన్స్?డ్? స్టేజ్ లివర్ క్యాన్సర్?తో పోరాడుతున్నాడని, అనారోగ్యం చివరి దశలో ఉందని చెప్పారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన కాలేయ క్యాన్సర్?తో బాధపడుతున్నారు. గత మూడు, నాలుగు రోజులుగా ఆయన వెంటిలేటర్పై ఉన్నారు" అని అమిని అప్పట్లో చెప్పారు. కాగా, గతేడాది జూన్? 8న రింకు సింగ్ సమాజ్? వాది పార్టీ ప్రియ సరోజ్?తో నిశ్చితార్థం చేసుకున్నారు. అతి చిన్న వయసులోనే లోక్?సభకు ఎంపీగా ఎన్నికైన వారిలో పిరయా సరోజ్? ఒకరిగా నిలిచారు. అయితే వీరి వివాహం మూడు నెలల్లో జరగాల్సి ఉండగా కొన్ని కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తుంది. అయితే తాజా సమాచారం ప్రకారం వీరి వివాహం 2026 జూన్?లో జరిగే అవకాశం ఉందని తెలిపారు. కానీ ఇదే సమయంలో రింకు తండ్రి అనారోగ్యంతో మరణించడంతో పెళ్లి మరింత వాయిదా పడే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ విషయం తెలుసుకున్న అభిమానులు రింకు కుటుంబానికి సానుభూతి తెలుపుతున్నారు. ఇలాంటి కఠిన పరిస్థితుల్లో రింకు దృఢంగా నిలవాలని కోరుకుంటున్నారు. పరిస్థితులు అన్నీ సర్దుమణిగిన త్వరగా జట్టు?తో కలిసి మరిన్ని మ్యాచ్?లు ఆడాల్సిందిగా సోషల్? మీడియాలో కామెంట్స్? ద్వారా తెలుపుతున్నారు. రింకు వరల్డ్‌కప్‌లో బ్యాటింగ్ విషయంలో మిశ్రమ ఫలితాలు అందుకున్నాడు. ఐదు ఇన్నింగ్స్‌లో మొత్తం 24 పరుగులు మాత్రమే చేశారు, అందులో రెండు సార్లు ఔట్ కాకుండా నిలిచాడు. ప్రస్తుతం గణంకాల ప్రకారం రింకు సింగ్? భారత టీ20 జట్టులో కీలక ఆటగాడుగా కొనసాగుతున్నారు. అంతర్జాతీయ టీ20 ఫార్మాట్?లో 45 మ్యాచ్?లు, 665 పరుగులు, 155.74 స్ట్రైక్ రేట్?ను సంపాదించాడు. ఐపీఎల్? ఫార్మాట్?లో 59 మ్యాచ్లు, 1099 పరుగులు, 145.18 స్ట్రైక్? రేట్? సంపాదించాడు.



# అభిషేక్‌పై యువరాజ్ సింగ్ ప్రశంసలు



టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ ఎట్టకేలకు ఫామ్?లోకి వచ్చాడు. ఈ టోర్నమెంట్?లో వరుసగా నాలుగు ఇన్నింగ్స్?ల్లో ఘోరంగా విఫలమైన ఈ యువ ఓపెనర్ తాజాగా జింబాబ్వేతో మ్యాచ్?లో అర్ధ శతకంతో రాణించాడు. 30 బంతుల్లో 55 పరుగులు చేసి, తన ఫామ్?పై మేనేజ్?మెంట్?కు ఉన్న అనుమానాలన్నింటినీ పటాపంచలు చేశాడు. ఈ క్రమంలోనే అతడి ఇన్నింగ్స్?పై మాజీ క్రికెటర్, తన మెంటార్? యువరాజ్ సింగ్ మోటివేషనల్ మెసేజ్ పంపించాడు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్?ఫామ్ ఇన్?స్టాగ్రామ్?లో స్టోరీ షేర్ చేశాడు. అభిషేక్ ఇన్నింగ్స్?పై ప్రశంసలు కురిపిస్తూ మెసేజ్ రాసుకొచ్చాడు. 'అర్థంలేని చర్చలు జరుగుతున్నప్పుడు బ్యాటింగ్ తోనే మాట్లాడావు. అభిషేక్ సార్ ఇది మంచి ప్రదర్శన. ఇలాగే ముందుకు సాగిపో' అని ఇన్?స్టా స్టోరీ రాసుకొచ్చాడు. అయితే ఈ టోర్నీలో అభిషేక్ వరుసగా ఫెయిల్ అవ్వడంతో అతడిపై తీవ్రంగా విమర్శలు వచ్చాయి. అందుకే అతడికి మద్దతుగా యువీ ఈ మెసేజ్ షేర్ చేశాడని ఫ్యాన్స్ అనుకుంటున్నారు. అలాగే ఈ మ్యాచ్?లో ఆకట్టుకున్న హార్దిక్ పాండ్య, అర్షదీప్ సింగ్?పై కూడా యూవీ ప్రశంసలు కురిపించాడు. 'అద్భుతమైన పవర్ హిట్టింగ్. ఇన్నింగ్స్?ను అద్భుతంగా ముగించావు' అని హార్దిక్?ను ప్రశంసించగా, 'స్పీడ్?స్టర్ అర్షదీప్ ట్రిపుల్ ధమాకా. సరైన సమయంలో వికెట్లు తీసి ప్రత్యర్థులను ఒత్తిడిలోకి నెట్టావు' అని యువీ పోస్టు చేశాడు. ఇటీవల అభిషేక్ విఫలం అవ్వడం వల్ల అతడు తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నాడు. ఈ క్రమంలోనే పాకిస్థాన్ మాజీ క్రికెటర్ మహ్మద్ ఆమిర్ కూడా అభిషేక్?పై తీవ్ర విమర్శలు గుప్పించాడు. 'అభిషేక్?కు డిఫెన్సివ్ క్రికెట్ ఆడడం రాదు. స్కిల్స్? లేవు, అతడు ఓ స్లోగర్ మాత్రమే' అని వ్యాఖ్యానించాడు. అయితే ఆమిర్ వ్యాఖ్యలకు తాజాగా టీమ్‌ఇండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కౌంటర్ ఇచ్చాడు. తన యూట్యూబ్ ఛానెల్?లో దీనిపై మాట్లాడాడు. 'అభిషేక్?పై మహ్మద్ ఆమిర్ చేసిన కామెంట్స్? తాలూకు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్?గా మారాయి. అయితే 'ఏ విధంగా అభిషేక్ మీకు స్లాగర్?గా కనిపిస్తున్నాడు?'. అతని ఆటతీరు గురించి మాట్లాడొచ్చు. కానీ, అలాంటి వ్యాఖ్యలు చేయడం సబబు కాదు. రీసెంట్?గా జింబాబ్వేతో మ్యాచ్?లో అతడి బ్యాటింగ్ సూపర్' 'తన మెంటార్ యువరాజ్ సింగ్ అని అందరికీ తెలుసు. కానీ యువరాజ్ కంటే అభిషేక్?కే పవర్ ఎక్కువ. తాను బాదిన బంతి ఎంతో దూరం వెళ్తుంది. అయితే, అతడికి స్కిల్స్ లేవని కొందరు అనుకుంటారు. కానీ అభిషేక్ జింబాబ్వేపై తాజా మ్యాచ్?లో అతడు అద్భుతమైన నైపుణ్యం దర్శించాడు'

# గంభీర్-సూర్య వేసిన మాస్టర్ ప్లాన్ అదుర్స్



ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ఎట్టకేలకు తన పవర్ ఏంటో చూపించాడు. సూపర్ 8 దశలో జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ సిక్సర్ల సునామీ సృష్టించాడు. ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు వరుసగా మూడు సార్లు డకౌట్ (0) అయి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న అభిషేక్, సరైన సమయంలో ఫామ్‌లోకి వచ్చి అందరి నోళ్లు మూయించాడు. చెన్నైలోని చెపాక్ స్టేడియంలో జరిగిన ఈ పోరులో కేవలం 30 బంతుల్లోనే 55 పరుగులు బాదాడు. ఇందులో 4 ఫోర్లు, 4 కళ్లు చెదిరే సిక్సర్లు ఉన్నాయి. టీ20 వరల్డ్ కప్‌లో అతనికి ఇది మొదటి హాఫ్ సెంచరీ కావడం విశేషం. అభిషేక్ శర్మ ఇలా ఒక్కసారిగా గాడిలో పడటం వెనుక టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వేసిన ఒక తెలివైన మాస్టర్ ప్లాన్ ఉంది. ఈ మ్యాచ్‌కు ముందు వరకు అభిషేక్ ఫామ్ చాలా దారుణంగా ఉండేది. లెఫ్ట్ హ్యాండర్ కావడంతో ప్రత్యర్థి జట్లు ఆఫ్ స్పిన్నర్లను రంగంలోకి దింపి అతడిని కట్టడి చేసేవి. అయితే ఈసారి గంభీర్-సూర్య ద్వయం ఒక వ్యూహాన్ని మార్చారు. ఇషాన్ కిషన్‌ను పక్కన పెట్టి, సంజూ శామ్సన్‌ను జట్టులోకి తీసుకోవడమే కాకుండా నేరుగా ఓపెనింగ్‌కు పంపారు. దీనివల్ల లెఫ్ట్-రైట్ కాంబినేషన్ కుదిరి జింబాబ్వే కెప్టెన్ లెక్కలు తలకిందులయ్యాయి. సాధారణంగా ఇద్దరు లెఫ్ట్ హ్యాండర్లు ఓపెనింగ్ చేస్తే ప్రత్యర్థులు ఆఫ్ స్పిన్నర్లతో బౌలింగ్ మొదలుపెడతారు. కానీ ఈసారి రైట్ హ్యాండర్ అయిన సంజూ శామ్సన్ క్రీజులోకి రావడంతో జింబాబ్వే ఆ సాహసం చేయలేకపోయింది. సంజూ స్పిన్‌ను అద్భుతంగా ఆడతాడు కాబట్టి, వారు పేసర్లను దించక తప్పలేదు. పేస్ బౌలింగ్‌ను చీల్చి చెండాడటంలో అభిషేక్ సిద్ధహస్తుడు. సరిగ్గా ఇదే జరిగింది. సంజూ శామ్సన్ 15 బంతుల్లోనే 24 పరుగులు చేసి మంచి పునాది వేయగా, అభిషేక్ తన దూకుడుతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. వీరిద్దరి మధ్య కుదిరిన 48 పరుగుల భాగస్వామ్యం ఈ టోర్నీలో భారత్‌కు అత్యుత్తమ ఓపెనింగ్ పార్ట్‌నర్‌షిప్. పవర్ ప్లే ముగిసేసరికి భారత్ ఏకంగా 80 పరుగులు చేసింది. ఈ అదిరిపోయే ఆరంభం వల్లే టీమిండియా 256 పరుగుల భారీ స్కోరును సాధించగలిగింది.

# భారత్‌పై ఆస్ట్రేలియా విజయం

ఆస్ట్రేలియా మహిళల జట్టు భారత్?పై వరుసగా రెండో విజయం సాధించింది. మూడు వన్డేల సిరీస్?లో భాగంగా భారత్?తో ఓవల్ వేదికగా జరిగిన రెండో వన్డేలో ఆసీస్ 5 వికెట్ల తేడాతో నెగ్గింది. భారత్ నిర్దేశించిన 252 పరుగుల టార్గెట్?ను ఆస్ట్రేలియా 36.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. జార్జియా వోల్ (101 పరుగులు) సెంచరీతో అదరగొట్టగా, ఫోబి లిచ్‌ఫీల్డ్ (80 పరుగులు) రాణించింది. భారత్ బౌలర్లలో కాశ్వీ గౌతమ్, దీప్తి శర్మ చెరో 2, క్రాంతి గౌడ్ 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లోల 9 వికెట్లకు 251 పరుగులు చేసింది. కెప్టెన్ హర్మన్?ప్రీత్ కౌర్ (51 పరుగులు), ఓపెనర్ ప్రతికా రావల్ (52 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. స్మృతి మంధాన (31 పరుగులు), కాశ్వీ గౌతమ్ (25 పరుగులు) ఫర్వాలేదనిపించారు. ఆసీస్ బౌలర్లలో అష్లీ గార్డ్?నర్, అనబెల్, అలన కింగ్ తలో 2, నికోల కేరీ, మేగన్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. తాజా విజయంతో ముడు వన్డేల సిరీస్?ను ఆసీస్ ఇంకో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో దక్కించుకుంది. మంగళవారం జరిగిన తొలి వన్డేలోనూ భారత్ ఓడింది. ఇక ఇరుజట్ల మధ్య నామమాత్రమైన మూడో మ్యాచ్ మార్చి 01న ఓవల్ వేదికగానే జరగనుంది. ఆ తర్వాత మార్చి 06న ఏకైక టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది.




# అర్ష్‌దీప్ సింగ్ సరికొత్త చరిత్ర



ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో టీమిండియా జైత్రయాత్ర కొనసాగుతోంది. గురువారం చెన్నై వేదికగా జరిగిన సూపర్-8 పోరులో భారత్ 72 పరుగుల తేడాతో జింబాబ్వేను చిత్తు చేసింది. ఈ విజయంతో భారత్ సెమీఫైనల్ బెర్త్‌కు అడుగు దూరంలో నిలిచింది. ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 256 పరుగులు చేసింది. ఇది టీ20ల్లో భారత్‌కు అత్యధిక స్కోరు కాగా, వరల్డ్ కప్ చరిత్రలో రెండో అతిపెద్ద స్కోరు. బ్యాటర్లు శివాలెత్తిన వేళ, బౌలింగ్‌లో అర్ష్‌దీప్ సింగ్ సరికొత్త రికార్డులతో చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ రికార్డుల వేట సాగించాడు. జింబాబ్వేపై 4 ఓవర్లలో కేవలం 24 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలో టీ20 వరల్డ్ కప్ చరిత్రలో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఇప్పటివరకు 33 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్న జస్ప్రీత్ బుమ్రాను అర్ష్‌దీప్ అధిగమించాడు. కేవలం 19 మ్యాచుల్లోనే అర్ష్‌దీప్ 35 వికెట్లు తీసి ఈ ఘనత సాధించడం విశేషం. బుమ్రా 23 మ్యాచుల్లో 33 వికెట్లు తీయగా, అశ్విన్ (32 వికెట్లు), హార్దిక్ పాండ్యా (29 వికెట్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. అంతేకాకుండా టీ20 వరల్డ్ కప్ చరిత్రలో ఒక లెఫ్ట్ ఆర్మ్ పేసర్‌గా అత్యధిక వికెట్లు తీసిన ప్రపంచ రికార్డును కూడా అర్ష్‌దీప్ తన పేరిట రాసుకున్నాడు. న్యూజిలాండ్ స్టార్ బౌలర్ ట్రెంట్ బౌల్ట్ (34 వికెట్లు) రికార్డును అతను బద్దలు కొట్టాడు. 257 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వేను భారత బౌలర్లు కట్టడి చేశారు. ఆ జట్టు ఓపెనర్ బ్రయన్ బెనెట్ (97 నాటౌట్) ఒంటరి పోరాటం చేసినా, మిగిలిన వారు విఫలమవడంతో జింబాబ్వే 184 పరుగులకే పరిమితమైంది. అర్ష్‌దీప్ మినహా మిగిలిన భారత బౌలర్లు పరుగులు ధారాళంగా సమర్పించుకోవడం కొసమెరుపు. భారత్ సాధించిన ఈ విజయంతో సౌతాఫ్రికా సెమీఫైనల్‌కు అర్హత సాధించగా, గ్రూప్-1 నుంచి రెండో సెమీస్ బెర్త్ కోసం భారత్, వెస్టిండీస్ మధ్య పోటీ నెలకొంది. ఆదివారం వెస్టిండీస్‌తో జరగబోయే మ్యాచ్‌లో గెలిస్తే భారత్ అధికారికంగా సెమీస్ చేరుతుంది. బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ విధ్వంసానికి సునీల్ గవాస్కర్ వంటి దిగ్గజాలే ఫిదా అవ్వగా, బౌలింగ్‌లో అర్ష్‌దీప్ సింగ్ స్వదేశీ బుమ్రాగా తన ముద్ర వేస్తున్నాడు. భారత్ ఇదే ఫామ్ కొనసాగిస్తే రెండోసారి టీ20 ప్రపంచ కప్ అందుకోవడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు.

# శ్రీలంక జట్టులో భారీ మార్పులు..

టీ20 వరల్డ్ కప్ 2026లో దారుణ ప్రదర్శన తర్వాత శ్రీలంక క్రికెట్ జట్టులో మార్పులు చోటుచేసుకోనున్నాయి. సహ-ఆతిథ్య దేశం అయిన శ్రీలంక జట్టు టోర్నమెంట్ సూపర్-8 దశ నుండే నిష్క్రమించడం జట్టుకు, అభిమానులకు తీవ్ర నిరాశ కలిగించింది. పొట్టి ప్రపంచ కప్‌లో లంక ప్రదర్శన ప్రభావం జట్టు కెప్టెన్, సెలక్షన్ కమిటీపై పడే అవకాశం ఉంది. కెప్టెన్ దాసున్ షనకను తొలగిస్తారని మాజీ క్రికెటర్లు అంచనా వేశారు.గ్రూప్ స్టేజ్‌లో వరుసగా 3 మ్యాచ్‌లు గెలిచి అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చిన శ్రీలంక జట్టుపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే లంక జట్టు సూపర్-8కు చేరుకోగానే, దాని ప్రదర్శన దారుణంగా తయారైంది. సూపర్ 8 పోరులో తొలి మ్యాచులో ఇంగ్లాండ్‌తో ఓటమి చవిచూసింది. ఆ తర్వాత న్యూజిలాండ్ సైతం లంకేయుల్ని తేలికగా ఓడించింది. ఈ రెండు వరుస ఓటములతో శ్రీలంక జట్టు దాదాపు సెమీఫైనల్ రేసు నుంచి తప్పుకున్నట్లే. 2014లో టీ20 వరల్డ్ కప్ గెలిచిన శ్రీలంక జట్టు, గత కొన్ని సంవత్సరాలుగా మేజర్ టోర్నమెంట్లలో టాప్-4 కి కూడా చేరుకోలేకపోతోంది. స్వదేశంలో ఆడటం కలిసొచ్చే అంశమైనా తీవ్రంగా నిరాశపరుస్తూ లంక జట్టు అంచనాలను అందుకోలేకపోయింది. మరోసారి ప్రపంచ కప్ నెరవేరకుండానే, కనీసం తుది పోరుకు సైతం చేరకుండానే ఇంటి బాట పట్టింది. దాంతో లంక క్రికెట్ బోర్డు కీలక నిర్ణయాలు తీసుకోనుంది. ఏఎఫ్‌పీ నివేదిక, వార్తా సంస్థల సమాచారం ప్రకారం, టీ20 వరల్డ్ కప్ 2026 ముగిసిన తర్వాత శ్రీలంక క్రికెట్ బోర్డు తమ జట్టు ప్రదర్శనను రివ్యూ చేయనుంది. ఆ తర్వాత కెప్టెన్ దసున్ షనక, జాతీయ సెలక్టర్లను తొలగించడం వంటి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. కొంతమంది తమ పదవుల నుంచి తప్పుకునే అవకాశం ఉందని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. శ్రీలంక హెడ్ కోచ్ సనత్ జయసూర్య, వరల్డ్ కప్ తర్వాత తాను పదవి నుండి తప్పుకుంటానని గతంలోనే ప్రకటించారు. అటువంటి పరిస్థితుల్లో ఈ మెగా టోర్నీ తరువాత టీమ్ మేనేజ్‌మెంట్‌లో భారీ మార్పులు తప్పవని చెప్పవచ్చు. న్యూజిలాండ్‌తో జరిగిన ఓటమి తర్వాత కెప్టెన్ దసున్ షనక తీవ్ర నిరాశకు లోనయ్యాడు. సొంతగడ్డపై తమ ప్రేక్షకుల ముందు ఈ తీరుగా టోర్నమెంట్ నుండి నిష్క్రమించడం అత్యంత అవమానకరమైన విషయమని అంగీకరించారు. జట్టు మంచి ఆరంభాన్ని అందుకున్నప్పటికీ, కీలక సమయాల్లో బౌలర్లు, బ్యాటర్లు ఒత్తిడికి లోనవడంతో ఓటములు తప్పలేదని పేర్కొన్నాడు.



# కామెడీలో కథాత్మక జోడింపు

## విష్ణు విన్యాసం మూవీ




శ్రీవిష్ణుని మ్యాన్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ అనే పేరుంది. దానికి తగ్గట్టే 'విష్ణు విన్యాసం' సినిమాను మొదట్నుంచీ పూర్తి వినోదాత్మక చిత్రంగా ప్రచారం చేశారు. శ్రీవిష్ణు కామెడీ మూవీ అనగానే ఆడియన్స్‌లో అంచనాలు కామన్. దాంతో నిర్మాణంలో ఉండగానే సినిమాపై హైప్ మొదలైంది. దానికి తగ్గట్టు ప్రచార చిత్రాలు కూడా సినిమాపై అంచనాలు పెంచాయి. 'విష్ణు విన్యాసం' అనే టైటిల్ పెట్టి తొలి అడుగులోనే ఆడియన్స్‌లో మార్కులు కొట్టేశాడు దర్శకుడు యదునాథ్ మారుతీరావు. విష్ణు(శ్రీవిష్ణు) ఓ కాలేజ్‌లో ట్రైనీ లెక్చరర్‌గా పని చేస్తుంటాడు. తను పర్మినెంట్ అవ్వాలంటే అల్రెడీ అక్కడ పనిచేస్తున్న లెక్చరర్స్‌లో ఎవరో ఒకరి దగ్గర అసిస్టెంట్‌గా కొన్నాళ్లు పనిచేయాలి. తనెవరి దగ్గరైతే పనిచేశాడో.. వాళ్లకు విష్ణు ప్రవర్తన, కేపబులిటీ నచ్చితే.. వాళ్లు కాలేజ్ హై కమాండ్‌కి రిఫర్ చేస్తే అప్పుడు అతను పర్మినెంట్ లెక్చరర్ అవుతాడు. దీనికోసం సర్వవిధాలా ప్రయత్నిస్తుంటాడు విష్ణు. అయితే.. విష్ణుని ఎలాగైనా కాలేజ్ నుంచి పంపించేయాలని కొందరు లెక్చరర్స్ ప్రయత్నిస్తుంటారు. విష్ణుని ఎవరి దగ్గరా చేరనీయకంపడా పావులు కదుపుతుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో అదే కాలేజ్‌లో పనిచేస్తున్న లేడీ లెక్చరర్ మనీషా(నయన్‌సారిక) విష్ణుని తన అసిస్టెంట్‌గా చేర్చుకుంటుంది. మనీషా అదొక టైప్. అన్ని వ్యసనాలూ ఉన్నట్టు కనిపిస్తున్న మనీషా దగ్గర తప్పక పనిచేస్తుంటాడు విష్ణు. కొన్ని నాటకీయ పరిణామాల కారణంగా మనీషా, విష్ణు ప్రేమలో పడతారు. పెళ్లి కూడా చేసుకోవాలనుకుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో విష్ణుకు మనీషాకు సంబంధించిన ఓ నిజం తెలుస్తుంది. ఇంతకీ ఏవిటా నిజం? అసలు అన్ని వ్యసనాలూ ఉన్న అమ్మాయిలా మనీషా ఎందుకు కనిపించింది? అసలు శ్రీవిష్ణుకు మనీషా ఎందుకు దగ్గరైంది? మనీషాకూ, విష్ణుకీ పెళ్లి జరిగిందా? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ. కథలోని కాంప్లిట్టే వైరైటీగా ఉంది. ప్రారంభం నుంచి ప్రశ్నలతోనే కథను మొదలుపెట్టాడు దర్శకుడు యదునాథ్ మారుతీరావు. జాతకాలను అతిగా విశ్వసించే హీరో.. జాతకంలో ఉండకూడని లోపం ఉన్న హీరోయిన్. ఇలాంటి ఇద్దరూ ప్రేమలో పడితే?.. అనేది ఈ కథలో కొత్తపాయింట్. దాన్ని దర్శకుడు మారుతీరావు వినోదాత్మకంగా చెప్పాడు. ఒకానొక దశలో హీరోయిన్ క్యారెక్టర్‌పైనే ఆడియన్స్‌కి అనుమానం కలిగేలా చేశాడు. ఈ క్రమంలో బాగా నవ్వించాడు కూడా. ఇంట్రవెల్ బ్యాంగ్‌లో అసలు విషయం రివీల్ చేసి, అందరికీ షాక్ ఇచ్చాడు. సెకాండాఫ్ అంతా అసలు కథను నడిపించాడు. చివరకు వినోదాత్మకంగా ముగింపు పలికాడు. ఓ విధంగా ఇది హీరోయిన్ కథ. ఆమె జీవితంలోకి హీరో రావడం, ఆమె జీవితానికి ఓ అర్థాన్నివ్వడంతో కథ ముగిసింది. మొత్తంగా ప్రథమార్ధం కామెడీగా, ద్వితీయార్ధం కాస్తంత కామెడీ, కాస్తంత ఎమోషన్స్‌తో సరదాగా సినిమా గడిచిపోయింది..ఎప్పటిలాగే మంచి జోష్‌తో తెరపై శ్రీవిష్ణు సందడి చేశారు. మ్యాన్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ అనే బిరుదుని సార్ధకం చేశాడు. ఇక ఇందులో కీలక పాత్ర పోషించిన నయన్‌సారిక కూడా చాలా బాగా నటించింది. నిజానికి ఆ అమ్మాయిది చాలా బరువైన పాత్ర. అతి తక్కువ పిరియడ్‌లో ఇంత మంచి పాత్ర దొరకడం నిజంగా తన అదృష్టమే. ఇక కమెడియన్ సత్య ఎప్పటిలాగే అందర్నీ నవ్వించాడు. ఇక మిగతా నటీనటులంతా తమతమ పాత్రలకు న్యాయం చేశారు.

# విరోష్ జంట పోస్టులకు మిలియన్లకొద్దీ వ్యూస్



టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ-రష్మికలు మూడు ముళ్ల బంధంతో ఒక్కటయిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26, గురువారం ఉదయం 10 గంటల 10 నిమిషాలకు విజయ్, రష్మిక మెడలో తాళి కట్టడంతో వీరి వివాహం సంప్రదాయబద్ధంగా పూర్తయ్యింది. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరైన ఈ వేడుక రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో హిందూ సాంప్రదాయాల ప్రకారం ఘనంగా జరిగింది. పెళ్లి అనంతరం నూతన దంపతులు తమ ఆనందాన్ని అభిమానులతో పంచుకున్నారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా వివాహ వేడుక ఫోటోలను షేర్ చేస్తూ రష్మిక హృదయాన్ని తాకే సందేశాన్ని పోస్ట్ చేశారు. హాయ్ మై లవ్స్.. నా భర్త విజయ్ దేవరకొండని పరిచయం చేస్తున్నాను అంటూ ప్రారంభించిన ఆమె, విజయ్ తన జీవితంలో ఎంత ప్రత్యేకమో భావోద్వేగంగా వివరించారు. నిజమైన ప్రేమ అంటే ఏమిటో చూపించిన వ్యక్తి విజయ్ అని, ప్రతిరోజూ పెద్ద కలలు కనమని ప్రోత్సహించిన వ్యక్తి ఆయనేనని చెప్పారు. తనలోని పాజిటివిటీని వెలికితీసిన వ్యక్తి విజయ్ అంటూ, 'నేను ఈ వ్యక్తి గురించి ఒక పుస్తకం రాయగలను' అని రష్మిక పలు ఫొటోలు షేర్ చేశారు. అలానే విజయ్ దేవరకొండ కూడా భావోద్వేగ పోస్టుతో అభిమానులను ఆకట్టుకున్నారు. ఒక రోజు ఆమెను చాలా మిస్ అయ్యాను. ఆమె ఉంటే నా రోజు ఇంకా బాగుండేదని అనిపించింది. ఆమెతో ఉంటే ఎక్కడైనా ఇంటి అనుభూతి కలుగుతుందని భావించాను. అందుకే నా బెస్ట్ ఫ్రెండ్‌ను నా భార్యగా చేసుకున్నాను. 26.02.2026' అంటూ తన ప్రేమను వ్యక్తం చేస్తూ పిక్స్ షేర్ చేశారు. అయితే విజయ్ దేవరకొండ పెట్టిన పోస్ట్‌కి కొద్ది గంటలలోనే 13 మిలియన్స్‌కి పైగా వ్యూస్ రాగా, రష్మిక పోస్ట్‌కి 15 మిలియన్స్‌కి పైగా వ్యూస్ వచ్చినట్టు తెలుస్తుంది. అంటే ఇద్దరికి కలిపి 28 మిలియన్స్‌కి పైగానే వ్యూస్ వచ్చాయి. ఇది సరికొత్త రికార్డ్ అంటున్నారు. భారతీయ సెలబ్రిటీల వివాహ జీవితాలలో ఇదో సరికొత్త రికార్డ్ అని చెబుతున్నారు. ఇక వీరి రిసెప్షన్ మార్చి 4న హైదరాబాద్ వేదికగా అట్టహాసంగా జరగనున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ నూతన దంపతులు కలిసి రణబాలి అనే పీరియడ్ యాక్షన్ డ్రామాలో నటిస్తున్నారు. భార్యాభర్తలుగా మారిన తర్వాత వీరిద్దరూ కలిసి నటిస్తున్న తొలి చిత్రం ఇదే కావడం విశేషం.



## ప్రాణస్నేహితులిద్దరూ వివాహంతో ఒక్కటయ్యారు

కళ్యాణి ప్రియదర్శన్ పోస్ట్ క్యూట్ కపుల్ విజయ్ దేవరకొండ-రష్మిక మందన్నా వివాహ బంధంతో ఒక్కటైన విషయం తెలిసిందే. పెళ్లి అనంతరం విజయ్?రష్మిక తమ వివాహ వేడుక ఫోటోలను సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. దీంతో 'విరోష్' జంటకు అభిమానుల నుంచి శుభాకాంక్షల వెల్లువ కురుస్తోంది.ఇదిలా ఉండగా, రష్మికకు స్నేహితురాలైన కళ్యాణి ప్రియదర్శన్ సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. విజయ్-రష్మికల పెళ్లి ఫోటోను షేర్ చేస్తూ ఆమె భావోద్వేగంగా రాసుకొచ్చారు. అత్యంత దయగల అమ్మాయి తన ప్రాణ స్నేహితుడిని వివాహం చేసుకోవడం నేను చూశాను. ఆమె అతడి వైపు అడుగులు వేస్తూ వస్తున్నప్పుడు ఇద్దరి కళ్లలో కనిపించిన ఆనందభాష్పాలు వారి ప్రేమకు గుర్తులుగా మారాయి అంటూ పేర్కొన్నారు. అలాగే, ఆమె ప్రతి అడుగు ఎన్నో భావోద్వేగ క్షణాలను మోసుకువస్తున్నట్టుగా అనిపించింది. వారి మౌనమే ప్రతిదానికి సమాధానంగా నిలిచింది. స్నేహంగా మొదలై ప్రేమగా మారిన ఈ జంటను ఇలా చూడటం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా. వీరికి ఇది మరో అందమైన ప్రారంభం అని కళ్యాణి తన పోస్ట్‌లో తెలిపారు. కళ్యాణి ప్రియదర్శన్ చేసిన ఈ ఎమోషనల్ పోస్ట్ సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది. అభిమానులు ఆమె పోస్ట్‌ని షేర్ చేస్తూ, నూతన దంపతులకు మరోసారి శుభాకాంక్షలు తెలుపుతున్నారు.గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ చిత్రాలలో కలిసి నటించిన ఈ జంట ఇప్పుడు భార్య భర్తలుగా మారారు. స్నేహం ప్రేమగా మారి ఇప్పుడు వివాహ బంధంతో ఒకటవ్వడం అభిమానులను ఆనందంలో ముంచెత్తుతోంది.టాలీవుడ్‌లో ఈ పెళ్లి వేడుక హాట్ టాపిక్‌గా మారగా, సెలబ్రిటీలు, ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా కొత్త జంటకి ఆశీస్సులు అందిస్తున్నారు.



## దీపిక అవకాశాలు చేజార్చుకుంటోందా ?

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణెళి ఇటీవల వరుస వార్తలతో ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారుతున్నారు. ఆమె కండీషన్స్ కారణంగా ఇప్పటికే ఒప్పుకున్న ప్రాజెక్టులు చేజారిపోతున్నాయనే ప్రచారం గత కొద్ది రోజులుగా నడుస్తోంది. ముఖ్యంగా టాలీవుడ్‌లో భారీ స్థాయిలో తెరకెక్కుతున్న స్పిరిట్, కల్కి 2 చిత్రాల నుంచి ఆమె బయటకు వచ్చినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా మరో హాలీవుడ్ అవకాశం కూడా చేజారిందనే టాక్ వినిపిస్తోంది. హాలీవుడ్‌లో పాపులర్ సిరీస్‌గా రూపొందిన ది వైట్ లోటస్ నాలుగవ సీజన్ కోసం దీపికా పదుకొనే పేరును మేకర్స్ పరిశీలించినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గ్లోబల్ రీచ్ ఉన్న ఈ సిరీస్‌లో నటించే అవకాశం దక్కింది అంటే అంతర్జాతీయంగా మంచి గుర్తింపు దక్కే అవకాశం ఉంటుంది. అయితే ఈ ప్రాజెక్ట్ కోసం మేకర్స్ ఆమెను ఆడిషన్‌కు రావాలని కోరినట్లు సమాచారం. కానీ, తాను ఆడిషన్‌కు హాజరు కాలేనని దీపికా స్పష్టం చేసినట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో ఆమె స్థానంలో మరో నటిని ఎంపిక చేసుకునే దిశగా 'ది వైట్ లోటస్' టీమ్ ముందుకు సాగిందని తెలుస్తోంది. ప్రముఖ అంతర్జాతీయ సిరీస్‌లో నటించే అవకాశం కోల్పోయిందనే వార్తలతో దీపికా అభిమానులు నిరాశకు గురవుతున్నారు. ఇప్పటికే కొన్ని పెద్ద ప్రాజెక్టుల నుంచి బయటకు వచ్చిన నేపథ్యంలో, హాలీవుడ్ కమ్‌బ్యాక్‌కు ఇది మంచి అవకాశంలా భావించకుండా ఇలా ఎందుకు బయటకు వచ్చిందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com